పోరు తెలంగాణ
పత్రిక ప్రకటనల కోసం
మరియు
చందాదారులుగా
చేరండి చేర్పించండి
వివరాలకు
సంప్రదించండి సెల్
8555918136

# పోరు తెలంగాణ

డిజిటల్ తెలుగు దినపత్రిక




కరీంనగర్ సంపుటి : 11 సంచిక : 322 గురువారం 08-10-2026 ఎడిటర్ : కొండ ప్రవీణ్ కుమార్ పేజీలు : 04 వేల : 04

## ప్లేగు ముప్పును కొట్టిపారేసిన రష్యా.. ఆందోళన అవసరం లేదన్న పుతిన్ ప్రభుత్వం

- సైబీరియాలో ల్యాబ్ ఉద్యోగి మృతితో ప్లేగుపై ఆందోళన
- ప్రజలకు ఎలాంటి ముప్పు లేదని స్పష్టం చేసిన రష్యా ఆరోగ్య శాఖ
- డబ్ల్యూహెచ్ఓకు సమాచారం ఇచ్చామని, పుకార్లను నమ్మవద్దని సూచన
- రష్యా మరింత పారదర్శకంగా ఉండాలన్న అమెరికా
- మృతురాలి కాంటాక్టులకు నెగెటివ్ అని తెలిపిన అధికారులు - మిగతా 2 లో



## ఇంధన కేంద్రాలపై దాడులు ఆపాలని సూచన

- రష్యా-ఉక్రెయిన్ యుద్ధానికి భారత్ 3-పాయింట్ ఫార్ములా.. అవేంటంటే?
- ధాన్యం, ఇంధన రవాణా కొనసాగించాలని హితవు
- వాణిజ్య నౌకలపై దాడులు ఆపాలని ప్రతిపాదన
- నల్ల సముద్రంలో వాణిజ్యానికి భద్రత కల్పించాలన సూచన
- 2024లో జైశంకర్ కీవ్ పర్యటనలో ప్రతిపాదన



రష్యా-ఉక్రెయిన్ యుద్ధంతో ఏర్పడుతున్న నష్టాన్ని తగ్గించేందుకు భారత్ కీలక ప్రతిపాదన చేసింది. యుద్ధం వెంటనే పూర్తిగా - మిగతా 2 లో

# పోరాటం ఆగదన్న రేవంత్ రెడ్డి

## తనను అడ్డుకున్న ఢిల్లీ పోలీసులపై అసహనం

ఢిల్లీలో కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ సహా ఇతర విపక్ష నాయకులను పోలీసులు అదుపులోకి తీసుకోవడంపై తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

- ఢిల్లీలో రాహుల్ గాంధీని అదుపులోకి తీసుకున్న పోలీసులు
- ఘటనను తీవ్రంగా ఖండించిన సీఎం రేవంత్ రెడ్డి
- రాహుల్‌ను కలిసేందుకు యత్నించిన రేవంత్‌ను అడ్డుకున్న పోలీసులు
- ప్రధాన ఎన్నికల కమిషనర్ రాజీనామా చేయాలని డిమాండ్
- ఈసీని అడ్డుపెట్టుకుని ఎన్నికల్లో గెలవాలని చూస్తున్నారని ఆరోపణ




2లో

## యాదాద్రి ప్లాంట్‌పై హరీశ్‌కు భట్టి సవాల్



2 లో..

- రూ.40,000 కోట్ల భారం ఎవరిదని ప్రశ్న!
- బొగ్గు లింకేజీ లేకుండానే ప్లాంట్ కట్టి ప్రజలపై రూ.40,000 కోట్ల భారం మోపారని భట్టి ఆరోపణ
- గరిష్ఠ డిమాండ్ ఉన్నా రాష్ట్రంలో కరెంట్ కోతలు లేవని వెల్లడి
- జెన్‌కో, ట్రాన్స్‌కోల ప్రైవేటీకరణ వార్తలను ఖండించిన డిప్యూటీ సీఎం

## త్వరలో బీజేపీలో కీలక పదవి అంటూ ప్రచారం



2లో

- బండి సంజయ్ నోట ఆసక్తికర మాటలు!
- బీజేపీ తనకు ఎన్నో అవకాశాలు ఇచ్చిందన్న కేంద్ర మంత్రి
- ఏ బాధ్యత అప్పగించినా శిరసావహిస్తానని వ్యాఖ్య
- పదవుల కోసం పాకులాడే వ్యక్తి కాదని వెల్లడి
- కేసీఆర్ భూ వివాదాలపై కాంగ్రెస్ ప్రభుత్వానికి డ్రామాలని విమర్శ
- 'ఓట్ చోరీ, సీట్ చోరీ' పేటెంట్ కాంగ్రెస్‌కే ఉందని ఆరోపణ

## నా లక్ష్యం 100 ఎఫ్ఐఆర్‌లు వాటిని మెడల్స్ గా భావిస్తా

- తనపై నమోదైన ఎఫ్ఐఆర్‌పై స్పందించిన రాహుల్ గాంధీ
- తనపై ఇప్పటికే 45 ఎఫ్ఐఆర్‌లు ఉన్నాయని వెల్లడి
- 'ఇండియా' కూటమి ఎంపీలతో ఖర్గే భోజన సమావేశం
- ఈసీపై పోరాటాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లాలని నిర్ణయం
- భేటీ అనంతరం జంతర్ మంతర్‌లో నిరసనకు విపక్షాలు సిద్ధం



2లో

నిన్న ఈసీ కార్యాలయం ముట్టడి నేపథ్యంతో తనపై నమోదైన ఎఫ్ఐఆర్‌ను తేలిగ్గా తీసుకున్న

## డ్రగ్స్‌పై యుద్ధం.. సమష్టిగా కదులుదామన్న మంత్రి లోకేశ్



- ఆంధ్రప్రదేశ్‌ను డ్రగ్స్ రహిత రాష్ట్రంగా మార్చేందుకు కార్యాచరణ
- 'ఆపరేషన్ చైతన్యం', 'డ్రగ్స్ వద్దు బ్రో' కార్యక్రమాల విస్తరణకు ఆదేశం
- డ్రగ్స్ నివారణపై సమన్వయం కోసం త్వరలో దక్షిణాది రాష్ట్రాల కాంక్లేవ్
- అవగాహన కల్పించేందుకు మంత్రుల బృందం క్షేత్రస్థాయి పర్యటనలు
- గంజాయి రవాణాపై ఉక్కుపాదం, సరిహద్దుల్లో నిఘా పటిష్ఠం

ఆంధ్రప్రదేశ్‌ను మాదకద్రవ్యాల రహిత - మిగతా 2 లో

## విష్ణువు చివరి అవతారమైన 'కల్కి'గా మోదీ కనిపిస్తున్నారు

భూటాన్ ప్రధాని ఆసక్తికర వ్యాఖ్యలు



- ప్రధాని మోదీపై భూటాన్ ప్రధాని పీఎం టోబ్గే ప్రశంసల వర్షం
- గ్లోబల్ సౌత్ గొంతుకను ప్రపంచ వేదికపై వినిపించడంలో మోదీ కీలక పాత్ర పోషించారని వ్యాఖ్య
- 2019లోనే మోదీని విష్ణువు అవతారంగా పేర్కొన్న విషయాన్ని గుర్తు చేసుకున్న టోబ్గే
- 'వికసిత్ భారత్' అంటే 'వికసిత్ భూటాన్' కూడా అని - మిగతా 2 లో

## ఇరాన్‌తో పోరు.. అమెరికాకు ఆయుధ నష్టం రూ.31 వేల కోట్లు

- ఇరాన్‌తో సైనిక చర్యల్లో అమెరికాకు భారీ నష్టం
- ఫిబ్రవరి నుంచి 81 విమానాలు, డ్రోన్లు ధ్వంసం లేదా దెబ్బతిన్నాయని వెల్లడి
- పునరుద్ధరణ ఖర్చు రూ.31,000 కోట్లకు చేరవచ్చని అంచనా
- అత్యధికంగా 45 ఎంక్యూ-9 రీపర్ డ్రోన్లు ధ్వంసం
- కాంగ్రెషనల్ రీసెర్చ్ సర్వీస్ నివేదికలో కీలక వివరాలు



2లో

ఇరాన్‌కు వ్యతిరేకంగా అమెరికా చేపట్టిన సైనిక చర్యల్లో ఆ దేశానికి భారీగా వైమానిక నష్టం వాటిల్లుతోంది. ఈ ఏడాది ఫిబ్రవరి 28న ప్రారంభమైన 'ఆపరేషన్ ఎపిక్ ఫ్యూరీ'లో ఇప్పటివరకు కనీసం 81 అమెరికా యుద్ధ విమానాలు, హెలికాప్టర్లు, మానవ రహిత డ్రోన్లు (యూఏవీ) ధ్వంసం కావడం లేదా దెబ్బతినడం జరిగిందని అమెరికా కాంగ్రెషనల్ రీసెర్చ్ సర్వీస్ (సీఆర్ఎస్) తన తాజా నివేదికలో

## ప్లేగు ముప్పును కొట్టిపారేసిన రష్యా.. ఆందోళన అవసరం లేదన్న పుతిన్ ప్రభుత్వం

తూర్పు సైబీరియాలోని ఇర్కుట్స్క్ రీజియన్‌లో ఓ ల్యాబొరేటరీ ఉద్యోగి మృతి చెందడంతో ప్లేగు మహమ్మారి వ్యాప్తి చెందుతుందనే ఆందోళనలపై రష్యా స్పందించింది. ఇది కేవలం ల్యాబ్‌కు పరిమితమైన ఒకేఒక్క ఘటన అని, ప్రజలకు ఎలాంటి ముప్పు లేదని స్పష్టం చేసింది. అయితే, ఈ విషయంలో మరింత పారదర్శకత అవసరమని అమెరికా కోరడంతో అంతర్జాతీయంగా ఈ ఘటనపై చర్చ మొదలైంది. రష్యా ఆరోగ్య పర్యవేక్షణ సంస్థ 'రోస్పోట్రెబ్నాడ్జోర్' ఈ వార్తలను తోసిపుచ్చింది. ఇర్కుట్స్క్ ప్రాంత ప్రజలకు ఎలాంటి అంటువ్యాధి ప్రమాదం లేదని బుధవారం ఒక ప్రకటనలో తెలిపింది. మరణించిన ఉద్యోగితో సన్నిహితంగా మెలిగిన వారికి వైద్య పరీక్షలు నిర్వహించామని, ఎవరిలోనూ ఇన్‌ఫెక్షన్ లేదా ప్రమాదకరమైన వ్యాధికారక క్రిముల ఆనవాళ్లు కనిపించలేదని స్పష్టం చేసింది. ముందుజాగ్రత్త, నివారణ చర్యలు పూర్తిస్థాయిలో అమలు చేశామని, ఈ పరిస్థితిపై ప్రపంచ ఆరోగ్య సంస్థకు (ఔనూ) కూడా సమాచారం అందించామని పేర్కొంది. క్రెమ్లిన్ ప్రతినిధి దిమిత్రి పెస్కోవ్ కూడా ఈ విషయంపై స్పందించారు. నిబంధనల ప్రకారమే గత వారంలో డబ్ల్యూహెచ్‌ఓకు సమాచారం అందించామని ధృవీకరించారు. కొన్ని మీడియా సంస్థలు తప్పుడు సమాచారాన్ని వ్యాప్తి చేస్తున్నాయని ఆరోపించారు. ఈ ఘటనపై మరింత పారదర్శకత కోరుతూ అమెరికా దౌత్యపరంగా ఫిర్యాదు చేసిందని తెలిపారు. అధికారిక ప్రకటనలను మాత్రమే విశ్వసించాలని ఆయన సూచించారు. ఇర్కుట్స్క్‌లోని ఓ స్థానిక టీవీ ఛానల్ కథనం ప్రకారం, సదరు మహిళ అక్టోబర్ 2న షెలెఖోవ్ పట్టణంలోని ఆసుపత్రిలో మరణించారు. వెంటనే ఆసుపత్రిని క్వారంటైన్ చేసి, ఆమెతో సన్నిహితంగా ఉన్నవారిని పర్యవేక్షణలో ఉంచారు. మంగళవారం నాటికి వారిలో ఎవరికీ ప్లేగు లక్షణాలు బయటపడలేదని అధికారులు ప్రకటించారు. ప్రపంచ ఆరోగ్య సంస్థ (ఔనూ) డైరెక్టర్ జనరల్ టెడ్రోస్ అథనోమ్ గాబ్రియేసస్ కూడా ఈ విషయాన్ని ధృవీకరించారు. ఆ ప్రాంతంలో ప్లేగు కేసులేవీ నమోదు కాలేదని రష్యా అధికారులు తమకు నివేదించారని చెప్పారు. రష్యా వెలుపల ఈ వ్యాధి వ్యాప్తి చెందే ప్రమాదం చాలా తక్కువగా ఉందని డబ్ల్యూహెచ్‌ఓ ముందుగానే అంచనా వేసింది. మృతురాలి అనారోగ్యాన్ని రష్యా అధికారులు సాధారణ "శ్వాసకోశ వైరల్ ఇన్‌ఫెక్షన్"గా అభివర్ణించారు. మరోవైపు, ఈ ఘటనపై అమెరికా ఆందోళన వ్యక్తం చేసింది. అమెరికా విదేశాంగ మంత్రి మార్కో రూబియో మాట్లాడుతూ.. అందుబాటులో ఉన్న వివరాలు చాలా పరిమితంగా ఉన్నాయని, ఈ పరిస్థితి చిన్నదా లేక తీవ్రమైనదా అనేది అస్పష్టంగా ఉందని అన్నారు. రష్యా మరింత సమాచారం పంచుకోవాలని ఆయన కోరారు. ఈ ఘటన కోవిడ్-19 మూలాలపై జరిగిన చర్చలను గుర్తుచేస్తోంది. సాధారణంగా ఎలుకల ద్వారా వ్యాపించే బ్యుబోనిక్ ప్లేగుకు భిన్నంగా, శ్వాసకోశ కణాల ద్వారా ఒకరి నుంచి మరొకరికి వ్యాపించే న్యుమోనిక్ ప్లేగు అత్యంత ప్రమాదకరమైనది. ఈ నేపథ్యంలోనే అంతర్జాతీయంగా ఆందోళనలు వ్యక్తమయ్యాయి.

## ఇంధన కేంద్రాలపై దాడులు ఆపాలని సూచన

ఆగకపోయినా.. దాని ప్రభావాన్ని తగ్గించేలా మూడు అంశాలతో కూడిన సంధి ప్రణాళికను సూచించింది. ఇంధన కేంద్రాలపై దాడులు ఆపడం, నల్ల సముద్రం ద్వారా ధాన్యం, ఇంధన రవాణాను కొనసాగించడం, వాణిజ్య నౌకలపై దాడులు నిలిపివేయడం ఇందులో ఉన్నాయి. భారత్ ప్రతిపాదించిన తొలి అంశం ఇంధన కేంద్రాలు, ఇతర కీలక మౌలిక వసతులపై దాడులు నిలిపివేయడం. విద్యుత్, ఇంధన వ్యవస్థలు దెబ్బతినకుండా చూడటం ద్వారా ప్రజల రోజువారీ జీవితం, ఆర్థిక కార్యకలాపాలపై యుద్ధ ప్రభావాన్ని తగ్గించవచ్చని భారత్ భావిస్తోంది. రెండో అంశం నల్ల సముద్రం రేవుల నుంచి ధాన్యం, ఇంధనం, సరకుల రవాణా కొనసాగించడం. యుద్ధం కారణంగా కీలక సరఫరా మార్గాలు దెబ్బతినకుండా చూడాలని భారత్ సూచించింది. ఆహారం, ఇంధన సరఫరాలో అంతరాయం రాకుండా ఇది ఉపయోగపడుతుందని భావిస్తోంది. మూడో అంశం వాణిజ్య నౌకల భద్రత. నల్ల సముద్రంలో వాణిజ్య నౌకలపై దాడులు పూర్తిగా ఆపాలని భారత్ ప్రతిపాదించింది. ఇప్పటివరకు జరిగిన చర్చల్లో ధాన్యం రవాణాకు ఎక్కువ ప్రాధాన్యం ఉండగా.. భారత్ మాత్రం అన్ని వాణిజ్య నౌకలకు భద్రత కల్పించే అంశాన్ని ముందుకు తెచ్చింది. ఇదే భారత ప్రతిపాదనను ప్రత్యేకంగా నిలబెడుతోంది. గతంలో వచ్చిన కొన్ని ప్రతిపాదనలు ధాన్యం రవాణాపైనే దృష్టి పెట్టాయి. అమెరికా ప్రతిపాదన ప్రధానంగా ఇంధన కేంద్రాలపై దాడులు ఆపే అంశానికి పరిమితమైంది. భారత్ మాత్రం ఇంధన వసతులు, సరకుల రవాణా, వాణిజ్య నౌకల భద్రతను ఒకే ప్రణాళికలో చేర్చింది. విదేశాంగ మంత్రి ఎస్.జైశంకర్ 2024 సెప్టెంబరు 3న కీవ్ పర్యటన సందర్భంగా ఈ ప్రతిపాదనను ముందుకు తెచ్చినట్లు సమాచారం. రష్యా-ఉక్రెయిన్ వివాదానికి చర్చలు, దౌత్య మార్గమే పరిష్కారమని భారత్ మొదటి నుంచి చెబుతోంది. యుద్ధం పూర్తిగా ముగిసే వరకు కనీసం కీలక రంగాల్లో దాడులను తగ్గించడం ద్వారా నష్టాన్ని నియంత్రించాలన్నది ఈ ప్రతిపాదన ఉద్దేశం.

## పోరాటం ఆగదన్న రేవంత్ రెడ్డి.. తనను అడ్డుకున్న ఢిల్లీ పోలీసులపై అసహనం

తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వ చర్యలను అప్రజాస్వామికమని ఆయన మండిపడ్డారు. కేంద్ర ఎన్నికల కమిషనర్ (సీఈసీ) జ్ఞానేశ్ కుమార్ తన పదవికి రాజీనామా చేసే వరకు తమ పోరాటం ఆగదని ఆయన ఈ సందర్భంగా స్పష్టం చేశారు. బుధవారం ఢిల్లీలో నిర్వహించిన నిరసన ప్రదర్శనలో రాహుల్ గాంధీని నిర్బంధించిన అనంతరం, ఆయనను పరామర్శించేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, కేరళ ముఖ్యమంత్రి వీడీ సతీశన్‌తో కలిసి పోలీస్ స్టేషన్‌కు వెళ్లారు. అయితే, వారిని పోలీసులు లోపలికి వెళ్లకుండా అడ్డుకోవడంతో పోలీసుల తీరుపై రేవంత్ రెడ్డి తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. శాంతియుతంగా నిరసన తెలిపే ప్రాథమిక హక్కును కాలరాస్తూ కేంద్ర ప్రభుత్వం నియంతృత్వ ధోరణితో వ్యవహరిస్తోందని ఆయన విమర్శించారు. ఎన్నికల కమిషన్ (ఈసీ) ఎస్సీ, ఎస్టీ, ఆదివాసీ, మైనారిటీ వర్గాల ఓటు హక్కును లక్ష్యంగా చేసుకుని వివక్షా పూరితంగా వ్యవహరిస్తోందని రేవంత్ రెడ్డి ఆరోపించారు. "గతంలో ఈడీ, సీబీఐ వంటి దర్యాప్తు సంస్థలను అడ్డం పెట్టుకుని ఎన్నికల్లో లబ్ధి పొందిన వారు, ఇప్పుడు ఏకంగా ఎన్నికల కమిషన్‌నే పావుగా వాడుకుంటున్నారు" అని ఆయన ధ్వజమెత్తారు. అక్రమ అరెస్టులు, పోలీసుల నిర్బంధాలకు విపక్షాలు భయపడవని రేవంత్ రెడ్డి తేల్చిచెప్పారు. దేశంలో ప్రజాస్వామ్యాన్ని, పౌరుల ఓటు హక్కును కాపాడేందుకు రాహుల్ గాంధీ నాయకత్వంలో తమ పోరాటం నిరంతరం కొనసాగుతుందని ఆయన పునరుద్ఘాటించారు.

## యాదాద్రి ప్లాంట్‌పై హరీశ్‌కు భట్టి సవాల్



తెలంగాణ ఉప ముఖ్యమంత్రి, ఇంధన శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్క, యాదాద్రి థర్మల్ విద్యుత్ కేంద్రం విషయంలో గత బీఆర్ఎస్ ప్రభుత్వంపై, మాజీ మంత్రి హరీశ్‌రావుపై విమర్శలు గుప్పించారు. బొగ్గు సరఫరాకు సరైన ఏర్పాట్లు చేయకుండానే ప్లాంట్‌ను నిర్మించి రాష్ట్ర ప్రజలపై రూ.40,000 కోట్ల భారం మోపారని ఆరోపించారు. ఈ తప్పిదాలకు ఎవరు బాధ్యత వహించాలని ఆయన సూటిగా ప్రశ్నించారు. ఎల్ నినో ప్రభావం వల్ల రాష్ట్రంలో విద్యుత్ గరిష్ఠ డిమాండ్ 19,892 మెగావాట్లకు చేరిందని తెలిపారు. ఇంతటి డిమాండ్ ఉన్నప్పటికీ, ప్రభుత్వం ఎలాంటి కోతలు లేకుండా నిరంతరాయంగా విద్యుత్ సరఫరా చేస్తోందని స్పష్టం చేశారు. వాస్తవాలు ఇలా ఉంటే, ప్రభుత్వాన్ని అభినందించాల్సింది పోయి అసత్యాలు ప్రచారం చేయడం సరికాదన్నారు. పదేళ్లు మంత్రిగా పనిచేసిన హరీశ్‌రావు ఇలా బాధ్యతారాహిత్యంగా మాట్లాడటం తగదని హితవు పలికారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం సింగరేణి నుంచి బొగ్గు లింకేజీ ఇస్తామని హామీ ఇచ్చి యాదాద్రి ప్లాంట్‌ను ప్రారంభించిందని, కానీ ప్లాంట్‌కు అవసరమైన జీ9 గ్రేడ్ బొగ్గు సింగరేణిలో అందుబాటులో లేదని భట్టి గుర్తుచేశారు. సింగరేణి నుంచి 7 మిలియన్ టన్నులు, మిగిలింది దిగుమతి చేసుకుంటామని ఒప్పందాలు చేసుకున్నా, బీఆర్ఎస్ హయాంలో వాటిని నెరవేర్చలేదని విమర్శించారు. బొగ్గు అనుసంధానం లేకుండానే ప్లాంట్‌ను నిర్మించారా లేదా అనే దానిపై హరీశ్‌రావు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక బొగ్గు సరఫరాకు ఏర్పాట్లు చేసి మూడు యూనిట్లను ప్రారంభించిందని భట్టి వివరించారు. జెన్‌కో, ట్రాన్స్‌కోలను ప్రైవేటీకరిస్తారంటూ వస్తున్న వార్తలను ఆయన కొట్టిపారేశారు. కేవలం రాజకీయ లబ్ధి కోసమే ప్రతిపక్షాలు విద్యుత్ అంశంపై రాద్ధాంతం చేస్తున్నాయని, తమ ప్రభుత్వానికి ప్రజా ప్రయోజనాలే ముఖ్యమని ఆయన స్పష్టం చేశారు.

## డ్రగ్స్‌పై యుద్ధం.. సమష్టిగా కదులుదామన్న మంత్రి లోకేశ్

మొదటిపేజీ తరువాయి - రాష్ట్రంగా మార్చే లక్ష్యంతో ప్రభుత్వం తన కార్యాచరణను ముమ్మరం చేసింది. డ్రగ్స్ నిర్మూలనపై హోంమంత్రి వంగలపూడి అనిత అధ్యక్షతన ఉండవల్లిలో జరిగిన మంత్రుల బృందం సమావేశంలో పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయంతో పనిచేసి ఈ లక్ష్యాన్ని సాధించాలని ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ పిలుపునిచ్చారు. ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించేందుకు మంత్రుల బృందం క్షేత్రస్థాయిలో పర్యటించాలని ఈ సమావేశంలో తీర్మానించారు. ఈ సందర్భంగా మంత్రి లోకేశ్ మాట్లాడుతూ, యువతను, విద్యార్థులను డ్రగ్స్ మహమ్మారి బారి నుంచి కాపాడేందుకు బహుముఖ వ్యూహంతో ముందుకు సాగాలని సూచించారు. రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ ఉన్నత పాఠశాలల్లో ఇప్పటికే 'ఈగల్ క్లబ్'లను ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు. గిరిజన ప్రాంతాల్లో 'ఆపరేషన్ చైతన్యం', విద్యాసంస్థల సమీపంలో 'సేఫ్ క్యాంపస్ జోన్', యువత కోసం 'డ్రగ్స్ వద్దు బ్రో' వంటి కార్యక్రమాలను మరింత విస్తృతం చేయాలని అధికారులను ఆదేశించారు. యూనివర్సిటీలు, కాలేజీల్లో విద్యార్థులతో నెలకోసారి టౌన్ హాల్ సమావేశాలు నిర్వహించి అవగాహన కల్పించాలన్నారు. డ్రగ్స్ నివారణపై ఇతర రాష్ట్రాలతో సమన్వయం కోసం త్వరలో విశాఖపట్నంలో దక్షిణాది రాష్ట్రాల కాంక్లేవ్ నిర్వహించాలని, సింథటిక్ డ్రగ్స్ నియంత్రణలో పంజాబ్ పోలీసుల అనుసరిస్తున్న విధానాలను అధ్యయనం




చేయాలని అధికారులకు సూచించారు. హోంమంత్రి అనిత మాట్లాడుతూ, ఒడిశా నుంచి గంజాయి రవాణాను అడ్డుకునేందుకు సరిహద్దు చెక్‌పోస్టుల్లో నిఘాను పటిష్ఠం చేశామని, డ్రోన్ల వినియోగాన్ని కూడా పెంచుతామని తెలిపారు. సమాజంలో చైతన్యం తెచ్చేందుకు 'బ్రేక్ ద సైలెన్స్' పేరుతో ప్రత్యేక కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు ఆమె వివరించారు. ఈగల్ ఐజీ ఆకె రవికృష్ణ మాట్లాడుతూ, రాష్ట్రంలో పట్టుబడిన గంజాయి చాక్లెట్లు బీహార్, ఉత్తరప్రదేశ్ రాష్ట్రాల నుంచి వచ్చినట్లు గుర్తించామని, ఆయా రాష్ట్రాల అధికారులను అప్రమత్తం చేశామన్నారు. ప్రిస్క్రిప్షన్ లేకుండా మత్తు మందులు విక్రయిస్తున్న 20 మెడికల్ షాపులను సీజ్ చేశామని, విజయవాడ, రాజమండ్రి నగరాల్లోని బ్లేడ్ బ్యాచ్‌లపై కఠిన చర్యలు తీసుకుంటున్నామని వెల్లడించారు. డ్రగ్స్ రవాణాను గుర్తించేందుకు 36 శిక్షణ పొందిన జాగిలాలను వినియోగిస్తున్నామని, రాపిడ్ డ్రగ్ డిటెక్షన్ కిట్లతో అనుమానితులకు పరీక్షలు నిర్వహిస్తున్నామని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా 192 మంది పాత నేరస్థులను గుర్తించి, వారిపై కఠిన చర్యలు తీసుకుంటున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఈ సమావేశంలో మంత్రులు సత్యకుమార్ యాదవ్, కొల్లు రవీంద్ర, గుమ్మిడి సంధ్యారాణి, ఇంటిలిజెన్స్ చీఫ్ మహేశ్ చంద్ర లడ్డా, హోంశాఖ ముఖ్య కార్యదర్శి కుమార విశ్వజిత్ తదితరులు పాల్గొన్నారు.

## నా లక్ష్యం 100 ఎఫ్ఐఆర్‌లు.. వాటిని మెడల్స్ గా భావిస్తా



కాంగ్రెస్ అగ్రనేత, లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ, తన లక్ష్యం 100 ఎఫ్ఐఆర్‌లు అని ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ఎన్ని ఎఫ్ఐఆర్‌లు నమోదు చేసుకున్నా తానేమీ వెనుకంజ వేయబోనని, ఆ కేసులను మెడల్స్ గా భావిస్తానని అన్నారు. సీఈసీ పదవికి జ్ఞానేశ్ కుమార్ రాజీనామా చేయాల్సిందేని పునరుద్ఘాటించారు. కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే ఆధ్వర్యంలో నేడు జన్‌పథ్‌లోని సాగర్ రత్న రెస్టారెంట్‌లో విపక్ష ఎంపీల భోజన సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఖర్గే మాట్లాడుతూ.. దేశంలో ప్రజాస్వామ్యాన్ని నాశనం చేస్తున్నారని, 'ఓట్ల దొంగతనం' అంశాన్ని ప్రజల్లోకి బలంగా తీసుకెళ్తామని స్పష్టం చేశారు. ఇదే సమావేశంలో ఆర్జేడీ ఎంపీ మనోజ్ ఝా మాట్లాడుతూ.. 'ఇది లంచ్ మాత్రమే కాదు, ఒక లాంచ్ కూడా కావచ్చు' అని చమత్కరించారు. కాగా, మంగళవారం 'ఓట్ల దొంగతనం' జరిగిందంటూ చీఫ్ ఎలక్షన్ కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ నిన్న విపక్ష ఎంపీలు ఎన్నికల సంఘం కార్యాలయానికి ర్యాలీగా వెళ్లేందుకు ప్రయత్నించారు. పోలీసులు వారిని అడ్డుకోవడంతో రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ వాద్రా సహా పలువురు నేతలు ఆకాశవాణి భవన్‌లోకి ప్రవేశించి సుమారు 8 గంటల పాటు బైఠాయించారు. అనుమతి లేకుండా భవనంలోకి ప్రవేశించినందుకు పోలీసులు వారిపై ఎఫ్ఐఆర్ నమోదు చేశారు. ఈ ఎఫ్ఐఆర్‌పై స్పందిస్తూ రాహుల్ గాంధీ, "నాపై ఇప్పటికే 45 ఎఫ్ఐఆర్‌లు ఉన్నాయి. నా లక్ష్యం 100" అని తేలికగా వ్యాఖ్యానించారు. భోజన భేటీ అనంతరం, ఎంపీలందరూ జంతర్ మంతర్ వద్ద నిరసన తెలిపేందుకు సిద్ధంగా ఉన్న బస్సుల్లో బయలుదేరారు. మోదీ, అమిత్ షా, మోహన్ భగవత్, జ్ఞానేశ్ కుమార్ కలిసి ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తున్నారని రాహుల్ ఆరోపించారు. ఈ పరిణామాల నేపథ్యంలో, పోలీసులు జంతర్ మంతర్, ఎన్నికల సంఘం కార్యాలయం వైపు వెళ్లే మార్గాల్లో భారీగా బారికేడ్లు ఏర్పాటు చేసి భద్రతను కట్టుదిట్టం చేశారు.

## విష్ణువు చివరి అవతారమైన 'కల్కి'గా మోదీ కనిపిస్తున్నారు

మొదటిపేజీ తరువాయి - భారత ప్రధాని నరేంద్ర మోదీపై భూటాన్ ప్రధాని షెరింగ్ టోబ్గే ప్రశంసల వర్షం కురిపించారు. మోదీని తనకు అన్నయ్యగా భావిస్తానని, ఆయనను విష్ణువు అవతారంగా కూడా చూస్తానని చెప్పారు. మోదీ 25 ఏళ్లుగా ప్రభుత్వ అధినేతగా కొనసాగుతూ ప్రజా సేవ చేస్తున్న తీరును కొనియాడారు. మోదీ నాయకత్వంలో పొరుగు దేశాలతో సంబంధాలకు భారత్ ప్రాధాన్యం ఇస్తోందని టోబ్గే పేర్కొన్నారు. గ్లోబల్ సౌత్ దేశాల గొంతుకను ప్రపంచ వేదికపై బలంగా వినిపించడంలో మోదీ కీలక పాత్ర పోషించారని చెప్పారు. ఆఫ్రికన్ యూనియన్‌ను జీ20లో శాశ్వత సభ్యుడిగా చేర్చడంలోనూ ఆయన కృషిని ప్రశంసించారు. మోదీతో తనకున్న అనుబంధాన్ని గుర్తు చేసుకున్న టోబ్గే.. ఆయనను చాలాకాలంగా అన్నయ్యగా భావిస్తున్నానని తెలిపారు. తర్వాత ఆయనను మార్గదర్శకుడిగా కూడా చూసినట్లు చెప్పారు. 2019లో మోదీని విష్ణువు అవతారంగా పేర్కొన్న విషయాన్ని గుర్తు చేసుకున్నారు. 2024లో ఢిల్లీలో మోదీని కలిసినప్పుడు తాను గతంలో చెప్పిన మాటల గురించి ఆలోచించానని, తాను తప్పుగా చెప్పలేదని తేల్చుకున్నానన్నారు.విష్ణువు చివరి అవతారమైన కల్కిగా మోదీ కనిపిస్తున్నారని టోబ్గే అన్నారు. అశాంతిని తొలగించి ధర్మాన్ని పునరుద్ధరించి కొత్త మార్పుకు నాంది పలికే అవతారమే కల్కి అని పేర్కొన్నారు 'వికసిత్ భారత్' అంటే 'వికసిత్ భూటాన్' కూడా అని టోబ్గే వ్యాఖ్యానించారు. 2014లో ప్రధాని అయిన కొద్ది వారాల్లోనే మోదీ తన తొలి విదేశీ పర్యటనకు భూటాన్‌ను ఎంచుకున్న విషయాన్ని గుర్తు చేశారు. ఆ పర్యటనలో భారత్-భూటాన్



సంబంధాలను 'బీ4బీ'గా మోదీ అభివర్ణించారని తెలిపారు. అంటే 'భూటాన్ కోసం భారత్.. భారత్ కోసం భూటాన్' అని వివరించారు. భూటాన్ అభివృద్ధి ప్రణాళికలకు భారత్ అందిస్తున్న సహకారాన్ని టోబ్గే ప్రశంసించారు. 13వ పంచవర్ష ప్రణాళిక కోసం భారత్ అందించే సాయాన్ని మోదీ ప్రభుత్వం రూ.10 వేల కోట్లకు పెంచిందని చెప్పారు.విద్య, వైద్యం, మౌలిక వసతులు, జల విద్యుత్, సాంకేతికత, వ్యవసాయం, వ్యాపార రంగాల్లో ఇరు దేశాల సహకారం విస్తరించిందన్నారు. భూటాన్ రాజు ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన గెలెఫు మైండ్‌ఫుల్‌నెస్ సిటీ ప్రాజెక్టుకు భారత్ పూర్తి మద్దతు ఇస్తోందని తెలిపారు. రైలు మార్గాలు, సరిహద్దు మౌలిక వసతులు, విమాన, డిజిటల్ కనెక్టివిటీ అభివృద్ధి దిశగా చర్యలు కొనసాగుతున్నాయని పేర్కొన్నారు.

## ఇరాన్‌తో పోరు.. అమెరికాకు ఆయుధ నష్టం రూ.31 వేల కోట్లు

వెల్లడించింది. ధ్వంసమైన ఈ పరికరాల స్థానంలో కొత్తవి సమకూర్చుకోవడానికి అయ్యే ఖర్చు 3.3 బిలియన్ డాలర్ల (సుమారు రూ. 31,000 కోట్లు) వరకు ఉండొచ్చని అంచనా. అక్టోబర్ 5న విడుదల చేసిన ఈ తాజా నివేదిక.. అమెరికా సైనిక ప్రకటనలు, మీడియా కథనాలు, రక్షణ శాఖ నివేదికల ఆధారంగా రూపొందింది. మే నెలలో విడుదల చేసిన నివేదికలో ఈ సంఖ్య 42గా ఉండగా, తాజా నివేదికలో ఇది 81కి చేరడం గమనార్హం. మే తర్వాత జరిగిన నష్టాలతో పాటు గతంలో లెక్కలోకి రాని ఘటనలను కూడా చేర్చడం వల్లే ఈ సంఖ్య పెరిగినట్లు నివేదిక స్పష్టం చేసింది. దెబ్బతిన్న కొన్ని విమానాలు మరమ్మతుల అనంతరం తిరిగి విధుల్లో చేరాయని కూడా పేర్కొంది. సైనిక కార్యకలాపాలు ఇంకా కొనసాగుతుండటంతో ఈ సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉంది.

## త్వరలో బీజేపీలో కీలక పదవి అంటూ ప్రచారం

మొదటిపేజీ తరువాయి - కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్‌కు త్వరలో తెలంగాణ బీజేపీలో కీలక బాధ్యతలు అప్పగించనున్నారనే ప్రచారం జరుగుతున్న వేళ ఆయన కీలక వ్యాఖ్యలు చేశారు. బీజేపీ తనకు ఎన్నో పదవులు, అవకాశాలు ఇచ్చిందని చెప్పారు. తాను పదవుల కోసం పాకులాడే వ్యక్తిని కాదన్నారు. పార్టీ ఏ బాధ్యత అప్పగించినా శిరసావహిస్తానని, కార్యకర్తగా పార్టీ కోసం పనిచేస్తానని స్పష్టం చేశారు. ప్రధాని నరేంద్ర మోదీ 25 ఏళ్ల ప్రజా సేవను పురస్కరించుకుని బీజేపీ కరీంనగర్ జిల్లా ఆధ్వర్యంలో 'సేవా జ్యోతి' ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడిన బండి సంజయ్.. కేసీఆర్ భూ వివాదాలపై కాంగ్రెస్ ప్రభుత్వం చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పడం అంతా డ్రామానేనని విమర్శించారు. బీఆర్ఎస్ అవినీతిపై చర్యలు తీసుకునే దమ్ము కాంగ్రెస్‌కు లేదన్నారు. కాంగ్రెస్ ఇచ్చిన ఆరు గ్యారంటీలపై పోరాడే సత్తా బీఆర్ఎస్‌కు లేదని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ మధ్య చీకటి ఒప్పందాలు ఉన్నాయని ఆరోపించారు. ఎన్నికల సంఘంపై కాంగ్రెస్ సహా విపక్షాలు చేస్తున్న విమర్శలపై బండి సంజయ్ తీవ్రంగా స్పందించారు. 'ఓట్ చోరీ, సీట్ చోరీ' పేటెంట్ కాంగ్రెస్‌కే ఉందని ఆరోపించారు. 1946లో కాంగ్రెస్ పీసీసీలన్నీ సర్దార్ పటేల్ ప్రధాని కావాలని ప్రతిపాదించినా.. నెహ్రూను ప్రధాని చేశారని విమర్శించారు. దేశంలో బోగస్ ఓట్లు ఉన్నాయని కాంగ్రెస్సే చెప్పిందని, ఇప్పుడు వాటిని తొలగిస్తుంటే ఎందుకు అభ్యంతరం చెబుతోందని ప్రశ్నించారు. ప్రధాని మోదీకి ఓటు, సీటు చోరీ చేయాల్సిన అవసరం లేదన్నారు. కుటుంబం, బినామీ ఆస్తులు, వారసత్వ రాజకీయాలు



ఆయనకు అవసరం లేదని చెప్పారు. 2047 నాటికి వికసిత్ భారత్ లక్ష్యంగా మోదీ పనిచేస్తున్నారని పేర్కొన్నారు. కాంగ్రెస్ సహా కొన్ని పార్టీలు చెప్పే మాటలు నమ్మి యువత మోసపోవద్దని బండి సంజయ్ సూచించారు. 2014కు ముందు, ఇప్పటి భారత్‌ను పోల్చి చూడాలని కోరారు. ఎన్నికల సంఘం రాజ్యాంగబద్ధ సంస్థ అని, అది బీజేపీ జేబు సంస్థ కాదన్నారు. రాజ్యాంగ సంస్థను బదనాం చేయడం ప్రజాస్వామ్యానికి ప్రమాదకరమని హెచ్చరించారు. ఎన్నికల సంఘాన్ని కలవాలంటే అపాయింట్‌మెంట్ తీసుకోవాలని రాహుల్ గాంధీకి సూచించారు. వందల మందితో వెళ్లి దాడి చేస్తే పోలీసులు అడ్డుకోక ఏం చేస్తారని ప్రశ్నించారు. అర్హులందరికీ ఓటు హక్కు కల్పించడంతో పాటు అనర్హుల పేర్లను ఓటర్ల జాబితా నుంచి తొలగించడమే ఎస్ఐఆర్ లక్ష్యమన్నారు. తెలంగాణలో అక్రమ చొరబాటుదారుల ఓట్లపై కూడా బండి సంజయ్ ఆరోపణలు చేశారు. మహేశ్వరం నియోజకవర్గంలోనే 30 వేలకు పైగా రోహింగ్యాల ఓట్లు ఉన్నాయని అన్నారు.

## ఎట్టి పరిస్థితుల్లోనూ జాప్యం వద్దు

రాజధాని పనులపై చంద్రబాబు సమీక్ష.. కీలక ఆదేశాలు ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతి నిర్మాణ పనులను వేగవంతం చేయడంపై ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రత్యేక దృష్టి సారించారు. రాజధాని ప్రాంతంలో ప్రతి నెలా కనీసం రూ. 2 వేల కోట్ల విలువైన పనులను పూర్తి చేయాలని ఆయన అధికారులకు స్పష్టమైన లక్ష్యాన్ని నిర్దేశించారు. మంగళవారం తన క్యాంపు కార్యాలయంలో పురపాలక శాఖ మంత్రి పి. నారాయణతో పాటు వివిధ నిర్మాణ సంస్థల ప్రతినిధులతో సీఎం ఉన్నత స్థాయి సమీక్ష నిర్వహించారు. గత నెలలో రాజధాని పరిధిలో రూ. 1,345 కోట్ల విలువైన పనులు పూర్తయినట్లు అధికారులు ఈ సందర్భంగా ముఖ్యమంత్రికి నివేదించారు. నిర్దేశిత లక్ష్యాలను గడువులోగా చేరుకోవాలంటే పనుల వేగాన్ని మరింత పెంచాలని చంద్రబాబు సూచించారు. ప్రస్తుతం అమరావతిలో 152 ప్రాజెక్టులకు సంబంధించి సుమారు 41 వేల మంది కార్మికులు క్షేత్రస్థాయిలో పనిచేస్తున్నారని మంత్రి నారాయణ వివరించారు. వివిధ నిర్మాణ సంస్థలు చేపట్టిన పనుల పురోగతిని సీఎం స్వయంగా ఆరా తీశారు. రాజధాని అభివృద్ధిలో కీలకమైన ఔటర్ రింగ్ రోడ్డు (ఓఆర్ఆర్) ప్రాజెక్టు పనులను త్వరితగతిన పట్టాలెక్కించాలని ముఖ్యమంత్రి ఈ సందర్భంగా అధికారులను ఆదేశించారు. ఈ ప్రాజెక్టుకు సంబంధించి కేంద్ర ప్రభుత్వంతో నిరంతరం సమన్వయం చేసుకుంటూ ముందుకు సాగాలని స్పష్టం చేశారు. నిర్మాణ పనుల్లో ఎట్టి పరిస్థితుల్లోనూ జాప్యం చోటుచేసుకోకూడదని అధికారులకు ఆయన దిశానిర్దేశం చేశారు.

## హరిపురంలో స్వశక్తి మహిళలకు
# టైలరింగ్ శిక్షణ కేంద్రం ప్రారంభం

### సర్పంచ్ గ్యారవేణి విజయ నాగరాజు యాదవ్





**పోరు తెలంగాణ ఓదెల ప్రతినిధి రవీంద్ర చారి :** పెద్దపెల్లి జిల్లా ఓదెల మండలం హరిపురం గ్రామంలో స్వశక్తి మహిళా సభ్యులకు స్వయం ఉపాధి అవకాశాలు కల్పించే లక్ష్యంతో 35 మంది మహిళలకు 45 రోజుల పాటు నిర్వహించనున్న టైలరింగ్ శిక్షణ కేంద్రాన్ని హరిపురం గ్రామ సర్పంచ్ గ్యారవేని విజయ నాగరాజు యాదవ్ ఆధ్వర్యంలో బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ మహిళలు టైలరింగ్‌లో నైపుణ్యం సాధించి స్వయం ఉపాధి పొందడంతో పాటు కుటుంబ ఆర్థికాభివృద్ధికి తోడ్పడాలని ఆకాంక్షించారు. మహిళలు శిక్షణను సద్వినియోగం చేసుకుని తమ నైపుణ్యాలను అభివృద్ధి చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ మాటూరి మహేందర్, వార్డు సభ్యులు బేరం రాజయ్య, ఆసరి మహేందర్ యాదవ్, మాకోటి ఓదెలు, టైలరింగ్ ట్రైనర్ రవళి, అలాగే సభ్యులు మాకోటి గౌతమి, స్వప్న, శ్రావణి, మమత, మౌనిక తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీగా నీలం మదు
# ముదిరాజ్ కు అవకాశం కల్పించాలి

### తెలంగాణ ముదిరాజ్ సంఘం పోరాట సమితి కార్యదర్శి గద గూటి మహేందర్ ముదిరాజ్..



**మహేశ్వరం, అక్టోబర్ 7, పోరు తెలంగాణ న్యూస్ ప్రతినిధి :** గవర్నర్ కోట ఎమ్మెల్సీగా నీలం మదు ముదిరాజుకు అవకాశం కల్పించాలని తెలంగాణ ముదిరాజ్ సంఘం పోరాట సమితి కార్యదర్శి గదకూటి మహేందర్ ముదిరాజ్ తెలిపారు. ముదిరాజ్ జనాభా నిష్పత్తి దామాషా ప్రకారం ముదిరాజులకు రాజకీయ ప్రాతినిధ్యంలో తీవ్ర అన్యాయం జరుగుతుందని ఆయన ఆవేదన వ్యక్తపరిచారు. అత్యధిక జనాభా గలిగిన ముదిరాజ్ సామాజిక వర్గానికి తగిన ప్రాతినిధ్యం కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని అన్నారు. నీలం మధు ముదిరాజ్ కుల,మత, వర్గ, ప్రాంత భేదాలు లేకుండా ప్రతి ఇంటికి తలుపు తట్టి తనకు తోచిన రీతిగా సహాయం అందించిన పేదల పక్షపాతి నీలం మధు అని అన్నారు. ఒక నిరుపేద కుటుంబంలో జన్మించి పేదల కష్టసుఖాలను అర్థం చేసుకొని పేదల సంక్షేమానికి అహర్నిశలు కృషి చేస్తున్న నీలం మధు ను చట్టసభలోకి పంపాల్సిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు. తన స్వయం కృషితో ఎదిగి సమాజసేవలో తనదైన ముద్ర వేస్తున్న నీలం మధు ముదిరాజ్ కు గవర్నర్ కోటాలో ఎమ్మెల్సీగా నియమించాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు. నీలం మదుకు ఎమ్మెల్సీగా అవకాశం కల్పిస్తే బడుగు బలహీన వర్గాల పక్షపాతిగా పనిచేస్తారని ఆయన పేర్కొన్నారు.

# ఆర్టీసీ ఎన్నికలలో టీఎంయూను గెలిపించాలి

### ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి పానుగంటి పర్వతాలు..
### ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి దత్తునాయక్..



**మహేశ్వరం, అక్టోబర్ 7, పోరు తెలంగాణ న్యూస్ ప్రతినిధి:** ఈనెల 9న జరిగే ఆర్టీసీ ఎన్నికలలో టీఎంయూను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి పానుగంటి పర్వతాలు, జిల్లా ప్రధాన కార్యదర్శి దత్తు నాయక్ లు పిలుపునిచ్చారు. ఆర్టీసీ గుర్తింపు ఎన్నికలలో ఎంప్లాయిస్ యూనియన్ టిఎంయు, జేఏసీ కూటమికి కార్మికులు మద్దతును ఇచ్చి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని వారు కోరారు. ఆర్టీసీని పరిరక్షించే జేఏసీ కూటమి నే గెలిపించాలని అన్నారు. సొంత లాభం కోసం కార్మికులను చీల్చే నాయకులను తరిమికొట్టాలని వారు అన్నారు. కార్మికుల సంక్షేమానికి కట్టుబడి పని చేస్తున్న టీఎంయూ జేఏసీ కూటమిని గెలిపించాలని వారు అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో డిపో జేఏసీ చైర్మన్ శంకర్ నాయక్, ఎంప్లాయిస్ యూనియన్ వర్కింగ్ ప్రెసిడెంట్ అహ్మద్ అలీ, డిపో కార్యదర్శి దేవేంద్ర గౌడ్, అత్తర్ పాషా, జితేందర్, కుమార్, బురాన్, శ్రీను కార్మికులు పాల్గొన్నారు.

# ఎస్ ఏ 1పరీక్ష సరళి ని
# పర్యవేక్షించిన డిప్యూటీ డైరెక్టర్ జాదవ్ అంబాజీ



**పోరు తెలంగాణ అక్టోబర్ 07: కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి :** కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా జైనూర్ మండల్ కేంద్రం లోని ఆశ్రమ పాఠశాల,బాలికలు లో జిల్లా గిరిజన సంక్షేమ ఉప సంచాలకులు జాదవ్ అంబాజీ బుధవారం ఆకస్మికంగా సందర్శించి ఎస్ ఏ 1పరీక్షల సరళిని పర్యవేకశించి ఉపాధ్యాయులకుసలహా సూచనలు ఇచ్చారు. ఈ సందర్భంగా పాఠశాలల్లో విద్యార్థుల హాజరు, పరీక్షల విధి విధానాలు , వసతి గృహ నిర్వహణ, భోజనశాల, వంటశాల, పరిశుభ్రత, తాగునీటి సౌకర్యం, మరుగుదొడ్ల నిర్వహణ, వైద్య సదుపాయాలు, విద్యార్థుల భద్రతా చర్యలను ఆయన క్షుణ్ణంగా పరిశీలించారు. విద్యార్థులతో నేరుగా మాట్లాడి వారి విద్యాభ్యాసం, భోజనం నాణ్యత, వసతి సౌకర్యాలు, ఆరోగ్యం, పాఠశాలలో ఎదురవుతున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు.ప్రతి విద్యార్థికి నాణ్యమైన విద్యతో పాటు మెరుగైన వసతి, పౌష్టికాహారం అందేలా ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు నిరంతరం పర్యవేక్షణ చేయాలని సూచించారు. పాఠశాల పరిసరాలను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచడంతో పాటు విద్యార్థుల ఆరోగ్యం, భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని ఆదేశించారు. ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు, విద్యా సౌకర్యాలు విద్యార్థులకు పూర్తి స్థాయిలో అందేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు సూచించారు.అనంతరం పాఠశాలల్లోని రికార్డులు, విద్యార్థుల హాజరు, వసతి గృహ నిర్వహణ తదితర అంశాలను పరిశీలించి, విద్యార్థుల సమస్యలను ఎప్పటికప్పుడు గుర్తించి పరిష్కరించాలని సిబ్బందికి సూచించారు. పాఠశాలల నిర్వహణ మరింత మెరుగుపడాలని, విద్యార్థులకు మెరుగైన విద్యా వాతావరణం కల్పించడమే గిరిజన సంక్షేమ శాఖ ప్రధాన లక్ష్యమని జాదవ్ అంబాజీ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఆత్రం పార్వతి ఉపాధ్యాయులు, పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# బీబీపేట్ పిఏసిఎస్ ( PACS ) నూతన పాలకవర్గం ప్రమాణ స్వీకారం

### రైతుల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం:
### ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్





**కామారెడ్డి జిల్లా ప్రతినిధి అక్టోబర్ 7. (పోరు తెలంగాణ న్యూస్:) :** కామారెడ్డి నియోజకవర్గంలోని బీబీపేట్ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం (PACS) నూతన పాలకవర్గ ప్రమాణ స్వీకార కార్యక్రమం బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్ ముఖ్య అతిథులుగా హాజరై నూతన పాలకవర్గానికి శుభాకాంక్షలు తెలిపారు. నూతన పిఎసిఎస్ చైర్మన్‌గా సుతారి రమేష్ ప్రమాణ స్వీకారం చేయగా, పాలకవర్గ సభ్యులు కూడా బాధ్యతలు స్వీకరించారు. అనంతరం చైర్మన్‌తో పాటు నూతన పాలకవర్గ సభ్యులను షబ్బీర్ అలీ అభినందించారు.రైతులకు అండగా పిఎసిఎస్ లు పనిచేయాలి ఈ సందర్భంగా మహమ్మద్ అలీ షబ్బీర్ మాట్లాడుతూ. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల సంక్షేమానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు. రైతుల ఆర్థిక స్థితిగతులు మెరుగుపడితేనే గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి సాధ్యమవుతుందని అన్నారు. రైతులకు పంట రుణాలు, నాణ్యమైన విత్తనాలు, ఎరువులు, ఇతర వ్యవసాయ సేవలు సకాలంలో అందేలా పిఎసిఎస్ లు సమర్థవంతంగా పనిచేయాలని సూచించారు. సహకార సంఘాలు కేవలం రుణాల పంపిణీకి మాత్రమే పరిమితం కాకుండా రైతులకు అవసరమైన అన్ని రకాల సేవలను అందించే కేంద్రాలుగా అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. రైతుల సంక్షేమం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం రైతు భరోసా, పంట రుణమాఫీ, ఉచిత విద్యుత్, రైతు బీమా, సాగునీటి వనరుల అభివృద్ధి తదితర కార్యక్రమాలను అమలు చేస్తోందని షబ్బీర్ అలీ తెలిపారు. రైతులకు మెరుగైన మార్కెటింగ్ సదుపాయాలు కల్పించడంతో పాటు వ్యవసాయ రంగాన్ని మరింత బలోపేతం చేయడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. బీబీపేట్ పిఏసిఎస్ నూతన చైర్మన్ సుతారి రమేష్ ని అభినందించిన ఆయన.. రైతులు తమపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకోవాలని సూచించారు. ఎలాంటి రాజకీయ భేదాలు లేకుండా ప్రతి రైతుకు సమానంగా సేవలందిస్తూ ఏసీఎస్ ను మరింత బలోపేతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు ఇల్యాస్ గారు, జిల్లా గ్రంధాలయ చైర్మన్ మద్ది చంద్రకాంత్ రెడ్డి, బీబీపేట్ సర్పంచ్ సాత్విక సాయి, బీబీపేట్ మండల అధ్యక్షులు, మార్కెట్ కమిటీ చైర్మన్ రాజు, మాజీ చైర్మన్ ఇంద్రసేన రెడ్డి, సొసైటీ చైర్మన్లు ఇంద్రకరణ్ రెడ్డి, గూడెం శ్రీనివాస్, భీంరెడ్డి, సుధాకర్, అనంత్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు సుదర్శన్, రాజ సెల్ అధ్యక్షులు బాలరాజు, మాజీ జడ్పీటీసీ తీర్మాల్ గౌడ్, నరేందర్ రెడ్డి, ఆశబోయిన శ్రీనివాస్, పట్టణ అధ్యక్షులు సందీప్, నాయకులు భారత్, టీంకు, డేవిడ్, అనిరుద్, భూమాగౌడ్, మధు యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు మహేష్, ప్రదీప్ మహిళలు, గ్రామస్తులు, నాయకులు పాల్గొన్నారు.

# ఆసిఫాబాద్‌లో రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ పోటీలకు పోస్టర్ ఆవిష్కరణ

### 33 జిల్లాల నుంచి 1,500 మంది అథ్లెట్లు..
### 200 మంది టెక్నికల్ అఫీషియల్స్ హాజరు....





**పోరు తెలంగాణ అక్టోబర్ 07: కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి :** కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా చరిత్రలో తొలిసారిగా రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ పోటీలకు ఆతిథ్యం ఇవ్వనుంది. ఈ సందర్భంగా 12వ తెలంగాణ రాష్ట్ర సబ్-జూనియర్ అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్స్--2026 (ú-10, ú-12, ú-14 బాలబాలికలు) పోస్టర్‌ను బుధవారం ఆసిఫాబాద్ ఎమ్మెల్యే కోవా లక్ష్మి, జిల్లా కలెక్టర్ కె. హరిత సంయుక్తంగా ఆవిష్కరించారు. ఈ రాష్ట్రస్థాయి పోటీలు అక్టోబర్ 11, 2026న ఆసిఫాబాద్‌లోని గిరిజన సంక్షేమ శాఖ మోడల్ స్పోర్ట్స్ స్కూల్ (బాలికలు) ప్రాంగణంలో నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జరగనున్న ఈ పోటీలకు రాష్ట్రంలోని 33 జిల్లాల నుంచి సుమారు 1,500 మంది అథ్లెట్లు, 200 మంది టెక్నికల్ అఫీషియల్స్ హాజరుకానున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కోవా లక్ష్మి మాట్లాడుతూ.గిరిజన జిల్లా అయిన ఆసిఫాబాద్‌లో ఇంత ప్రతిష్ఠాత్మకమైన రాష్ట్రస్థాయి క్రీడా పోటీలు నిర్వహించడం గర్వకారణమన్నారు. పోటీల విజయవంతమైన నిర్వహణకు తనవంతు పూర్తి సహకారం అందిస్తానని హామీ ఇచ్చారు. చిన్నారుల్లో క్రీడా ప్రతిభను వెలికితీయడానికి ఇలాంటి పోటీలు ఎంతో దోహదపడతాయని అన్నారు. జిల్లా కలెక్టర్ కె. హరిత మాట్లాడుతూ. సుమారు 1,500 మంది చిన్నారులు పాల్గొనే ఈ మహా క్రీడా సంగమాన్ని పకడ్బందీగా నిర్వహించాలని సూచించారు. రాష్ట్రస్థాయి పోటీలకు వచ్చే క్రీడాకారులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లు పూర్తి చేసి, ఆసిఫాబాద్ జిల్లా ఖ్యాతిని రాష్ట్రస్థాయిలో చాటాలని నిర్వాహకులకు సూచించారు. ఈ కార్యక్రమంలో డి ఆర్ డి ఓ పీడీ బి. దత్తారావు, ట్రైబల్ వెల్ఫేర్ డిప్యూటీ డైరెక్టర్ జె. అంబాజీ, ఎ సి ఎం ఓ ఉద్ధవ్, జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ అధ్యక్షులు కొట్నాక విజయ్ కుమార్, ప్రధాన కార్యదర్శి గుండం లక్ష్మణ్, యంగ్ ఇండియా నోడల్ ఆఫీసర్ మీనా రెడ్డి, అసోసియేషన్ సభ్యులు శ్రీనివాస్, సుభాష్, మున్సిపల్ వైస్ చైర్మన్ ఎం.డి. హైమద్, కోచ్‌లు విద్యాసాగర్, అరవింద్, తిరుమల్, రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

# లలిత కళా సమితి ఆధ్వర్యంలో పోస్టు కార్డు ఉద్యమం

### కళా సంస్థ స్థలాన్ని కాపాడాలని
### కమిషనర్ కు వినతి పత్రం
### సమస్య పరిష్కరించకపోతే శాస్త్రి
### చౌరస్తాలో రిలే నిరాహార దీక్షలు.





**పోరు తెలంగాణ ప్రతినిధి // మెట్ పల్లి :** మెటుపల్లి పట్టణం: లలిత కళా సమితి మరియు డివిజన్ సాధన సమితి ఆధ్వర్యంలో బుధవారం రోజున కబ్జాకు, దురాక్రమణకు గురైన లలిత కళా సమితి స్థలాన్ని కాపాడాలని కోరుతూ చావిడి చౌరస్తాలో ఉన్న హెడ్ పోస్టాఫీసు వద్ద ఉన్న పోస్టు బాక్స్ లో పోస్టుకార్డులు వేసి మెటుపల్లి రెవెన్యూ డివిజనల్ అధికారి, మండల రెవెన్యూ అధికారి, మున్సిపల్ కమిషనర్, మున్సిపల్ కమిషనర్ లకు పోస్టుకార్డులు పంపినట్లు డివిజన్ సాధన సమితి, లలిత కళా సమితి ప్రతినిధులు తెలిపారు. అనంతరం మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ కమిషనర్ కు లలిత కళా సమితి ఆధ్వర్యంలో కబ్జాకు గురైన సంస్థ స్థలాన్ని కాపాడటానికి సత్వరమే స్పందించి ఆక్రమణదారులపై తగిన న్యాయపరమైన, చట్టపరమైన చర్యలు తీసుకుని సంస్థ స్థలాన్ని కాపాడి మెటుపల్లి పాత తాలూకా ప్రాంత కళాకారులకు న్యాయం చేయాలని కోరారు. ఒకవేళ సంబంధిత అధికారులు స్పందించకుండా ఇలాగే నిర్లక్ష్యం, మౌనం వహిస్తే సోమవారం నుండి పట్టణంలోని పాత బస్టాండ్ శాస్త్రి చౌరస్తాలో రిలే నిరాహార దీక్షలు నిర్వహిస్తామని ప్రకటించారు. ఈ కార్యక్రమంలో డివిజన్ సాధన సమితి అధ్యక్షులు తోకల సత్యనారాయణ, ప్రతినిధులు నాంపల్లి గట్టయ్య, దేశీరాజు దేవలింగం, స్వర్ణకార సంఘం నాయకులు ఇల్లెందుల కృష్ణమాచారి, లలిత కళా సమితి వర్కింగ్ ప్రెసిడెంట్ మట్టెల గంగాధర్, ప్రధాన కార్యదర్శి కోటగిరి చైతన్య, సహాయ కార్యదర్శి డి ఎల్ ఎన్ వర్మ, నాయకులు కొండ్లేపు శ్రీనివాస్, శంకు అశోక్, లలిత కళా సమితి సభ్యులు అనంతం, దశరథం, శేఖర్ మాస్టర్, అనిల్ మాస్టర్, స్వామి, నారాయణ, రాజగంగారాం, లింగం, లింబాద్రి, గంగారాం, గణేష్, కవులు, కళాకారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రకృతి మిత్ర ఆధ్వర్యంలో వన్య
# ప్రాణుల సంరక్షణ పై అవగాహన కార్యక్రమం






### ప్రకృతి సిద్ధ వస్తువుల ప్రదర్శన..
### అడవి తల్లి ఒడిలో గడిపిన గ్రామ ప్రజలు..స్ఫూర్తి నింపిన ప్రజల ప్రతిజ్ఞ.

**పోరు తెలంగాణ మంచిర్యాల జిల్లా,అక్టోబర్ 7 :** జాతీయ వన్యప్రాణి సంరక్షణ వారోత్సవాల సందర్భంగా ప్రకృతి మిత్ర తెలంగాణ ఆధ్వర్యంలో మంచిర్యాల జిల్లా జైపూర్ మండలం లోని జాతీయస ఆదర్శ గ్రామంగా గుర్తింపు పొందిన ముదిగుంట గ్రామ శివారులోని అటవీ ప్రాంతంలో వన్య ప్రాణుల సంరక్షణ..మానవ బాధ్యత అనే అంశం ముదిగుంట పరిసర గ్రామ ప్రజలకు అటవీ శాఖ, పోలీసు శాఖ అధికారులతో కలిసి పెద్ద ఎత్తున అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ప్రకృతిమిత్ర తెలంగాణ రాష్ట్ర వ్యవస్థాపకుడు రాష్ట్ర ప్రభుత్వ "వాల్టా" చట్టం పర్యావరణ వేత్త గుండేటి యోగేశ్వర్, జైపూర్ తాసిల్దార్ వనజా రెడ్డి ఎంపీడీఓ శ్రీపతి బాపూరావు, డిప్యూటీ ఫారెస్ట్ రేంజ్ అధికారులు అజహర్ అబ్దుల్, సంతోష్ కుమార్ మాట్లాడుతూ అడవుల తోనే మానవ మనుగడ ఉంటుందని వర్షాలు కురుస్తాయని అడవులు నరికి వన్య ప్రాణులకు రక్షణ ఉండదని సూచించారు.. బజార్ కు బట్ట సంచులతో వెళ్లాలన్నారు, భారత రాజ్యాంగం 51ఎ / జి ప్రకారం ప్రకృతి రక్షణ ప్రతి పౌరుని బాధ్యత అని సూచించారు. ప్రస్తుతం మనం ఎదుర్కొంటున్న "ఎలినినో "లాంటి వాతావరణ మార్పులకు అకాల ఎండల కష్టాలకు కారణం పచ్చదనం లేకపోవడం, అడవుల నరికివేత, అన్ని జీవుల వేట అడవి నిప్పు ఇలాంటి కారణాలు అన్నారు. అడవులను తల్లిలాగా పన్ను జీవులను కుటుంబ సభ్యులుగా గౌరవించాలన్నారు. అడవులను వనజీవులు రక్షించే బాధ్యత గ్రామ ప్రజలపై ఆధారపడి ఉందని అన్నారు. జాతీయ ఉత్తమ గ్రామ ముదిగుంట సర్పంచ్ ఆకుల రవికుమార్, ప్రజా ప్రతినిధులు మాట్లాడుతూ ముదిగుంట, మిట్టపల్లి, కాన్కూర్ గ్రామాల్లో అడవుల్లో, వన్యప్రాణి సంరక్షణ, సింగిల్ యూస్ ప్లాస్టిక్ పూర్తిగా నిషేధం అయ్యేలా చర్యలు తీసుకుంటామన్నారు. అనంతరం వివిధ ప్రకృతి సిద్ధ పదార్థాలు ఏర్పాటుచేసిన చేసిన వస్తువులను ప్రదర్శన తిలకించారు. అడవి అంతా కలియ తిరిగారు అడవిలో హాయిగా గడిపారు. అడవిలో ప్లకార్డు ప్రదర్శిస్తూ వన్య జీవులు రక్షణ..భావితరాలకు రక్షణ....అడవులతోనే మనం.. లేకుంటే మరణం... పులి అడవి కోసం ..అడవి పులి కోసం....వన్య ప్రాణుల రక్షణ మనందరి బాధ్యత....అడవికి నిప్పు భవితకు ముప్పు.. అడవుల్లో ప్లాస్టిక్ వినియోగం మారుదాం..అంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. అనంతరం ప్రకృతిమిత్ర వ్యవస్థాపకులు గుండేటి యోగేశ్వర్ సర్పంచ్ వివిధ అధికారులతో కలిసి వన్ అన్ని ప్రాణి సంరక్షణపై సంరక్షణపై ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం గ గ్రామ సర్పంచులకు సన్మానం చేసే అభినందించారు. ఈ కార్యక్రమంలో ప్రకృతిమిత్ర సాహితీ విభాగం బాధ్యులు ప్రముఖ కవి గోపగాని రవీందర్. మిట్టపల్లి కానుకుర్ సర్పంచులు, ఉప సర్పంచులు మాజీ సర్పంచులు, ఫారెస్ట్ అధికారులు కామెర మనోహర్, పోడేటి సురేష్, రామా గౌడ్ వెంకటేశ్వర గౌడ్, పత్తి సంధ్యారాణి, పెద్ది రాజు,మహిళా సమాఖ్య విజయ, సి.సి ఆరనక్క రాజన్న, పరిసర ప్రాంత గ్రామ ప్రజలు మహిళలు, యువత ఉత్సాహంగా పాల్గొన్నారు.

# గ్రామాలలో పరిశుభ్రత, సురక్షిత త్రాగునీటిపై అవగాహన కల్పించాలి





రాష్ట్ర కార్మిక, ఉపాధి శిక్షణ, కర్మాగార, గనులు భూగర్భ శాఖ మంత్రి గడ్డం వివేకానంద

**పోరు తెలంగాణ, మంచిర్యాల జిల్లా,అక్టోబర్ 7, 2026:** గ్రామీణ ప్రాంతాలలో ప్రజలకు సురక్షితమైన త్రాగునీరు అందించడంతో పాటు నీటి వనరుల పరిరక్షణ, పరిశుభ్రతపై అవగాహన కల్పించేందుకు ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించాలని రాష్ట్ర కార్మిక, ఉపాధి శిక్షణ, కర్మాగార, గనులు భూగర్భ శాఖ మంత్రి గడ్డం వివేకానంద అన్నారు. బుధవారం జిల్లాలోని భీమారం మండలం దాంపూర్ గ్రామంలో ఏర్పాటు చేసిన బాలవికాస నీటి శుద్ధికరణ పథకాన్ని అధికారులు, ప్రజా ప్రతినిధులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి మాట్లాడుతూ బాలవికాస నీటి శుద్ధికరణ పథకం ప్రజలకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని తెలిపారు. 3 లక్షల 25 వేల రూపాయలతో ఏర్పాటు చేయడం జరిగిందని, 5 రూపాయలకు 20 లీటర్ల శుద్ధమైన త్రాగునీటిని అందుబాటులో ఉంచడం జరుగుతుందని తెలిపారు. నీటిని పొదుపుగా వినియోగించడం, త్రాగునీటి వనరులను పరిశుభ్రంగా ఉంచడం, నీటి కాలుష్యాన్ని నివారించడం వంటి అంశాలపై ప్రజలకు అవగాహన కల్పించాలని తెలిపారు. గ్రామాలలోని నీటి సరఫరా వ్యవస్థను నిరంతరం పర్యవేక్షిస్తూ, ప్రజలకు స్వచ్ఛమైన త్రాగునీరు అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రజా సంక్షేమంలో భాగంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల పథకంలో భాగంగా గ్రామంలో 72 ఇండ్ల పనులు కొనసాగుతున్నాయని తెలిపారు. గృహజ్యోతి పథకం క్రింద అర్హులైన లబ్ధిదారులకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్, రేషన్ కార్డుదారులకు చౌక ధరల దుకాణాల ద్వారా ఒక్కొక్కరికి 6 కిలోల చొప్పున సన్న బియ్యం పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు. రాజీవ్ ఆరోగ్య శ్రీ పథకం ద్వారా 10 లక్షల రూపాయల విలువ గల కార్పొరేట్ స్థాయి వైద్యాన్ని అందించడం జరుగుతుందని, వ్యయపరిమితి దాటిన వారికి ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా ఆర్థిక సహాయం అందించడం జరుగుతుందని తెలిపారు. విద్యారంగ అభివృద్ధిలో భాగంగా రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలలలో సుమారు 10 వేల మంది ఉపాధ్యాయులను నియమించి విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించడం జరుగుతుందని తెలిపారు. చెన్నూర్ నియోజకవర్గ పరిధిలోని సోమనపల్లిలో 200 కోట్ల రూపాయల వ్యయంతో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాల ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. ప్రజల సౌకర్యార్థం 100 పడకలతో ప్రభుత్వ ఆసుపత్రిని ఏర్పాటు చేయడం జరిగిందని, త్వరలోనే ప్రారంభించి ప్రజలకు వైద్య సేవలు అందించడం జరుగుతుందని తెలిపారు. ప్రజల కోసం పల్లె దవాఖానకు శంకుస్థాపన చేయడం జరిగిందని, 4 కోట్ల రూపాయలతో సి.సి. రహదారుల ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. బతుకమ్మ కొరకు హైమాస్ లైట్లు ఏర్పాటు చేయడం జరుగుతుందని, బోర్లు ఏర్పాటు చేసి నీటిని అందుబాటులో ఉంచేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, సిబ్బంది, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# కామారెడ్డి జిల్లాలో సర్పంచ్ జులూం: నకిలీ బిల్లులపై సంతకాల కోసం మహిళా పంచాయతీ కార్యదర్శికి బెదిరింపులు





**కామారెడ్డి జిల్లా ప్రతినిధి :అక్టోబర్ 7.(పోరు తెలంగాణ న్యూస్:)** : రాజకీయ ఒత్తిళ్లకు లొంగకుండా నిబంధనల ప్రకారం విధులు నిర్వహిస్తున్న ఒక మహిళా ప్రభుత్వ ఉద్యోగిపై స్థానిక ప్రజాప్రతినిధి తీవ్రస్థాయిలో ఒత్తిడి తెస్తూ, బెదిరింపులకు దిగిన ఉదంతం కామారెడ్డి జిల్లాలో సంచలనం రేపుతోంది. పాల్వంచ మండలం, ఫరీద్‌పేట్ గ్రామ సర్పంచ్ నరసింహారెడ్డి. గ్రామ మహిళా పంచాయతీ కార్యదర్శిని నకిలీ బిల్లులపై సంతకాలు పెట్టాలంటూ తీవ్రంగా వేధిస్తున్నట్లు సమాచారం. గ్రామంలో జరిగిన పనులకు సంబంధించి ఎలాంటి వోచర్లు, సరైన ఆధారాలు లేని తప్పుడు బిల్లులను క్లియర్ చేయాలని సర్పంచ్ నరసింహారెడ్డి సదరు మహిళా కార్యదర్శిపై గత కొన్ని రోజులుగా ఒత్తిడి తెస్తున్నారు. అందుకు ఆమె నిరాకరించడంతో, సర్పంచ్ ఆమెను బెదిరిస్తూ.. "నువ్వు దొంగ బిల్లులు పెట్టు, సంతకాలు చెయ్.. నేను ఆడిట్‌లో చూసుకుంటా. ఆడిట్ అధికారులకు డబ్బులు ఇచ్చి నేనే మేనేజ్ చేస్తా, నీకెందుకు?" అంటూ బహిరంగంగానే హెచ్చరించినట్లు తెలుస్తోంది. ప్రభుత్వ సొమ్మును దుర్వినియోగం చేస్తూ, అధికారులను లంచాలతో మేనేజ్ చేస్తామని ఒక బాధ్యతాయుతమైన పదవిలో ఉన్న సర్పంచ్ మాట్లాడటం స్థానికంగా తీవ్ర చర్చనీయాంశమైంది.

**అధికారుల అండ చూసుకునేనా ఈ జులూం?:**

ఇప్పటికే ఫరీద్‌పేట్ గ్రామ పంచాయతీలో అవినీతి అక్రమాలు, నిధుల దుర్వినియోగం తారాస్థాయికి చేరడంతో జిల్లా కలెక్టర్ సదరు సర్పంచ్‌కు షోకాజ్ నోటీసు కూడా జారీ చేసినట్లు తెలుస్తోంది. ఈ నేపథ్యంలో తన తప్పులను కప్పిపుచ్చుకోవడానికి, రికార్డులను సరిచేయడానికి పంచాయతీ కార్యదర్శిపై సర్పంచ్ మరింత ఒత్తిడి పెంచినట్లు సమాచారం. తెలంగాణ పంచాయతీరాజ్ చట్టం ప్రకారం.. ఆధారాలు లేని తప్పుడు బిల్లులపై సంతకాలు పెడితే, భవిష్యత్తులో వచ్చే ఆడిట్ లేదా విజిలెన్స్ విచారణల్లో సర్పంచ్‌తో పాటు పంచాయతీ కార్యదర్శి కూడా నేరస్థులుగా మారి ఉద్యోగం కోల్పోయే ప్రమాదం ఉంది. ఈ నేపథ్యంలో తన ఉద్యోగ ధర్మాన్ని కాపాడుకుంటూ నకిలీ బిల్లులను తిరస్కరించినందుకు సదరు మహిళా అధికారికి రక్షణ కరువైంది.

# జంగంపల్లి పిఎసిఎస్ (PACS ) నూతన పాలకవర్గం ప్రమాణ స్వీకారం

రైతుల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం:

ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్




**కామారెడ్డి జిల్లా ప్రతినిధి అక్టోబర్ 7. (పోరు తెలంగాణ న్యూస్:)** : కామారెడ్డి నియోజకవర్గంలోని జంగంపల్లి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం (PACS) నూతన పాలకవర్గ ప్రమాణ స్వీకార కార్యక్రమం బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్ ముఖ్య అతిథులుగా హాజరై నూతన పాలకవర్గానికి శుభాకాంక్షలు తెలిపారు. నూతన సొసైటీ చైర్మన్‌గా సావుసాని యాదవరెడ్డి ప్రమాణ స్వీకారం చేయగా, పాలకవర్గ సభ్యులు కూడా బాధ్యతలు స్వీకరించారు. అనంతరం చైర్మన్‌తో పాటు నూతన పాలకవర్గ సభ్యులను షబ్బీర్ అలీ అభినందించారు.

**రైతులకు అండగా సొసైటీలు పనిచేయాలి.**

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల సంక్షేమానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు. రైతుల ఆర్థిక స్థితిగతులు మెరుగుపడితేనే గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి సాధ్యమవుతుందని అన్నారు. రైతులకు పంట రుణాలు, నాణ్యమైన విత్తనాలు, ఎరువులు, ఇతర వ్యవసాయ సేవలు సకాలంలో అందేలా PACSలు సమర్థవంతంగా పనిచేయాలని సూచించారు. సహకార సంఘాలు కేవలం రుణాల పంపిణీకి మాత్రమే పరిమితం కాకుండా రైతులకు అవసరమైన అన్ని రకాల సేవలను అందించే కేంద్రాలుగా అభివృద్ధి చెందాలని షబ్బీర్ అలీ ఆకాంక్షించారు. రైతుల సంక్షేమం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం రైతు భరోసా, పంట రుణమాఫీ, ఉచిత విద్యుత్, రైతు బీమా, సాగునీటి వనరుల అభివృద్ధి తదితర కార్యక్రమాలను అమలు చేస్తోందని షబ్బీర్ అలీ తెలిపారు. రైతులకు మెరుగైన మార్కెటింగ్ సదుపాయాలు కల్పించడంతో పాటు వ్యవసాయ రంగాన్ని మరింత బలోపేతం చేయడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. జంగంపల్లి సొసైటీ నూతన చైర్మన్ సావుసాని యాదవరెడ్డి ని అభినందించిన ఆయన.. రైతులు తమపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకోవాలని సూచించారు. ఎలాంటి రాజకీయ భేదాలు లేకుండా ప్రతి రైతుకు సమానంగా సేవలందిస్తూ సొసైటీను మరింత బలోపేతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు ఇల్యాస్ గారు, జిల్లా గ్రంథాలయ చైర్మన్ మద్ది చంద్రకాంత్ రెడ్డి, భిక్నూర్ మండల అధ్యక్షులు నరేందర్ రెడ్డి, రాజంపేట మండల అధ్యక్షులు కృష్ణ రావు, సొసైటీ చైర్మన్లు ఇంద్రకరణ్ రెడ్డి, గూడెం శ్రీనివాస్, భీంరెడ్డి, సుధాకర్, అనంత్ రెడ్డి, ఎస్సీ సెల్ అధ్యక్షులు బాలరాజు, ప్రకాష్, వీరన్న, లింగ రెడ్డి, కామారెడ్డి పట్టణ అధ్యక్షులు సందీప్, దోమకొండ మండల అధ్యక్షులు ఆశబోయిన శ్రీనివాస్, కామారెడ్డి మండల అధ్యక్షులు రాజగౌడ్, డీసీసీబీ మాజీ డైరెక్టర్ సిద్దారములు, మాజీ సర్పంచ్ నర్సింలు,ఫైసల్, పటేల్ సాయిబాబా, బాలకిషన్, సుధాకర్ రెడ్డి, షాద్దుల్లాహ్, నరేష్, బాబు, ప్రభాకర్ గౌడ్, ఆనంద్ రావు, స్వామి, గంగారాం, శివ కుమార్, శ్రీనివాస్ గౌడ్, గోపి గౌడ్, శ్రవణ్ రెడ్డి, దిలీప్ కుమార్, నాగరాజు, బాల్వంత్ రావు, రమేష్ నాయక్, శ్రీను నాయక్, ప్రవీణ్ నాయక్, వార్డ్ సభ్యులు బాబు, బన్నీ, సుజాత, రవి, అమీన్, కార్తీక్, నాయకులు భారత్, టీంకు, డేవిడ్, అనిరుద్, ప్రదీప్ మహిళలు, గ్రామస్తులు, నాయకులు పాల్గొన్నారు.

# జీలకుంట రైతులకు రహదారి బీటీ రోడ్డు నిర్మాణం

చెరువు కట్ట నుంచి జగ్గయ్యపల్లి వరకు.

1.65 కి.మీ. రహదారి బీటీ రోడ్డునిర్మాణం.

ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపిన సర్పంచ్ రాగిడి మంగ శ్రీనివాసరెడ్డి.

**పోరు తెలంగాణ ఓదెల ప్రతినిధి రవీంద్ర చారి** : పెద్దపల్లి జిల్లా ఓదెల మండలం జీలకుంట గ్రామ రైతులు ఎన్నో ఏళ్లుగా ఎదురుచూస్తున్న రహదారి సౌకర్యం ఎట్టకేలకు అందుబాటులోకి రానుంది. చెరువు కట్ట నుంచి జగ్గయ్యపల్లి వరకు వ్యవసాయ భూములకు వెళ్లేందుకు సరైన దారి లేక రైతులు పడుతున్న ఇబ్బందులను గుర్తించిన ప్రభుత్వ విప్, శాసనసభ్యులు విజయ రమణారావు ప్రత్యేక చొరవ తీసుకొని రూ. 2.05 కోట్ల నిధులతో 1.65 కిలోమీటర్ల బీటీ రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభమయ్యాయి. వ్యవసాయ భూములకు వెళ్లే దారి సక్రమంగా లేకపోవడంతో రైతులు, వ్యవసాయ కూలీలు నిత్యం ఇబ్బందులు ఎదుర్కొనేవారు. వర్షాకాలంలో పరిస్థితి మరింత కష్టంగా మారేది. ట్రాక్టర్లు, ఇతర వ్యవసాయ వాహనాలను పొలాల వద్దకు తీసుకెళ్లడం కూడా ఇబ్బందిగా ఉండేది. ఈ నేపథ్యంలో చెరువు కట్టపై నిర్మిస్తున్న బీటీ రోడ్డు రైతుల రాకపోకలకు ఎంతో ఉపయోగకరంగా మారనుంది. ఏళ్లుగా పెండింగ్‌లో ఉన్న ఈ సమస్యకు రూ. 2.05 కోట్ల నిధులు మంజూరు చేయించి రహదారి నిర్మాణానికి మార్గం సుగమం చేసిన ఎమ్మెల్యే విజయ రమణారావుకు గ్రామ ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు. గ్రామ రైతుల చిరకాల వాంఛ నెరవేరుతున్నందుకు సంతోషంగా ఉందని సర్పంచ్ మంగ శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ.. గ్రామ రైతుల ఇబ్బందులను ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లగా, సమస్యను గుర్తించి నిధులు మంజూరు చేయించారని తెలిపారు. చెరువు కట్ట నుంచి జగ్గయ్యపల్లి వరకు బీటీ రోడ్డు పూర్తయితే రైతులకు వ్యవసాయ భూములకు రాకపోకలు సులభతరం అవుతాయని అన్నారు. గ్రామ అభివృద్ధి, రైతుల సౌకర్యాన్ని దృష్టిలో ఉంచుకుని మంజూరు చేసిన ఎమ్మెల్యే విజయ రమణారావుకు జీలకుంట గ్రామ ప్రజల తరఫున సర్పంచ్ మంగ శ్రీనివాస్ రెడ్డి హృదయపూర్వక



ధన్యవాదాలు తెలిపారు.

# పాడిబండ గ్రామపంచాయతీ వట్టి వాగు కాలనీలో ఘనంగా పోషణ మాసం కార్యక్రమం



**పోరు తెలంగాణ అక్టోబర్ 07: కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి :** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా పాడిబండ గ్రామపంచాయతీ పరిధిలోని వట్టివాగు కాలనీ దిశా మోడల్ పాఠశాల ఆవరణలో బుధవారం పోషణ మాసం కార్యక్రమాన్ని నిర్వహించారు. చిర్రకుంట ఐసీడీఎస్ సూపర్‌వైజర్ ఎస్. సుజాత ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమానికి సర్పంచ్ ఆత్రం ఈశ్వరి బాయి హాజరయ్యారు. ఎస్సీఆర్పీ రాథోడ్ రవీందర్ మాట్లాడుతూ గర్భిణీలు, బాలింతలు, చిన్నారులు పోషకాహారంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. ఆకుకూరలు, కూరగాయలు, పండ్లు, విటమిన్లు, ఖనిజ లవణాలతో కూడిన సమతుల్య ఆహారం తీసుకోవాలని తెలిపారు. అనంతరం గర్భిణీలకు పోషకాహారం, ఆరోగ్యం, వ్యక్తిగత పరిశుభ్రతపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ, ఆశా, వైద్య సిబ్బంది, ప్రధానోపాధ్యాయుడు కుమరం మాధవ్‌రావు, అంగన్‌వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# రెక్సల్ వెల్ఫేర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత రేషన్ పంపిణీ



**పోరుతెలంగాణ ప్రతినిధి చెన్నూరు :** పేదలను ఆదుకోవడమే సంస్థ ముఖ్య ఉద్దేశం లక్ష్మణ్ జీచెన్నూర్ మున్సిపాలిటీ పరిధిలో బుధవారం రెక్సల్ వెల్ఫేర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత సరుకుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా లక్ష్మణ్ జీ, ఆదినారాయణ, తిరుపతి, సతీష్, జాడి తిరుపతి బీజేపీ బి ఎల్ ఎ 1పాల్గొని లబ్ధిదారులకు సరుకులను అందజేశారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథి లక్ష్మణ్ జీ మాట్లాడుతూ.. రెక్సల్ వెల్ఫేర్ ఫౌండేషన్ సీఈఓ రంజిత్ సింగ్ రాథోడ్ ప్రతి పేదవాడికి ఉచిత రేషన్ అందించాలనే సత్సంకల్పంతో ఈ సంస్థను స్థాపించారని తెలిపారు. సంస్థ నిబంధనల ప్రకారం ఇందులో చేరిన ప్రతి ఒక్కరూ మరొక ఇద్దరిని చేర్పించడం ద్వారా వారికి సంవత్సరం పాటు ఉచితంగా సరుకులు అందుతాయని, ఈ విధంగా ప్రతి ఒక్కరూ సమాజ సేవలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమానికి సభా అధ్యక్షులు నిమ్మల సాగర్, కప్ప ప్రతాప్ సింగ్, కిష్టంపేట సర్పంచ్ రావుల తిరుమల, తిరుపతి, ఎన్నం సతీష్, ముత్యాల శ్రావణి, నిమ్మల విశాల, అడప శ్రీనివాస్, పిట్టల లక్ష్మణ్, కొప్పుల మల్లయ్య, తదితరులు పాల్గొన్నారు.

# అంకుషాపూర్ లో రెక్సల్ వెల్ఫేర్ పౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత రేషన్ పంపిణీ




**పోరు తెలంగాణ మంచిర్యాల అక్టోబర్ 7 :** భీమారం మండలం పోలంపల్లి గ్రామపంచాయితి పరిధిలోని అంకుషాపూర్ గ్రామంలో రెక్సెల్ వెల్ఫేర్ పౌండేషన్ ఆధ్వర్యంలో బుధవారం ఉచిత సరుకుల పంపిణీ చేయడం జరిగింది కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా లక్ష్మణ్ జీ ఆదినారాయణ,తిరుపతి, సతిష్ పాల్గొని లబ్ధిదారులకు సరుకులను పంపిణీ చేశారు , అనంతరం ముఖ్య అతిథి లక్ష్మణ్ జీ మాట్లాడుతూ రెక్సల్ వెల్పర్ పౌండేషన్ సీఈఓ రంజిత్ సింగ్ రాథోడ్ ప్రతిపేదవాడికి ఉచిత రేషన్ అందించాలని ఈయొక్క సంస్థను స్థాపించారని, సంస్థ యొక్క నిబంధనల ప్రకారం ఇందులో చేరిన ప్రతి ఒక్కరూ మరో ఇద్దర్నీ చేర్పించడం ద్వారా వారికి సంవత్సరం పాటు సరుకులు అందుతాయని ఇలా చెప్పడం ద్వారా మీరుకూడా సమాజ సేవలో పాల్గొన్న వారు ఔతరని అన్నారు, ఈ కార్యక్రమంలో జాడి తిరుపతి , బీజేపి మండల అధ్యక్షులు బోర్లకుంట శంకర్ , మాడెం శ్రీనివాస్,నిమ్మల సాగర్ , ఆలం బాపు , కొత్తపెల్లి ఉపసర్పంచ్ దుర్గం జనార్దన్ , ఆకుదారి శంకర్ ఏల్పుల సతీష్, మల్లేష్ చంద్రయ్య సమ్మ గౌడ్ పాల్గొన్నారు,

# రాష్ట్రస్థాయి ఉత్తమ అధ్యాపక అవార్డు గ్రహీత ప్రొఫెసర్ నాగేష్‌కు ఘన సన్మానం



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి భిక్కనూరు, అక్టోబర్ 7. (పోరు తెలంగాణ న్యూస్:)** : ఉస్మానియా విశ్వవిద్యాలయంలోని పట్టణ మరియు పర్యావరణ అధ్యయనాల ప్రాంతీయ కేంద్రం (రీజినల్ సెంటర్ ఫర్ అర్బన్ అండ్ ఎన్విరాన్మెంటల్ స్టడీస్ -- రెక్యూస్) సంచాలకులుగా పనిచేస్తున్న భూగోళ శాస్త్ర విభాగం సీనియర్ ప్రొఫెసర్ బి. నాగేష్ రాష్ట్రస్థాయి ఉత్తమ అధ్యాపక అవార్డును అందుకున్న సందర్భంగా తెలంగాణ విశ్వవిద్యాలయం దక్షిణ ప్రాంగణంలోని జియోఇన్ఫర్మాటిక్స్ విభాగం అధ్యాపక బృందం ఘనంగా సన్మానించింది. ఈ సందర్భంగా ప్రొఫెసర్ నాగేష్‌ను శాలువా, పుష్పగుచ్ఛంతో సత్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, రానున్న రోజుల్లో పట్టణీకరణ, పట్టణాభివృద్ధి మరియు పర్యావరణ పరిరక్షణకు సంబంధించిన అధ్యయనాలు, పరిశోధనల్లో తమ వంతు సహకారాన్ని అందిస్తామని తెలిపారు. ముఖ్యంగా విద్యార్థులు మరియు అధ్యాపకులకు నూతన సాంకేతిక పరిజ్ఞానం, పరిశోధనా అంశాలు మరియు సమకాలీన పట్టణ--పర్యావరణ సమస్యలపై అవగాహన కల్పించేందుకు కృషి చేస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ విశ్వవిద్యాలయం దక్షిణ ప్రాంగణం ప్రిన్సిపాల్ డా. ఆర్. సుధాకర్ గౌడ్, డా. టి. ప్రతిజ్ఞ, జియోఇన్ఫర్మాటిక్స్ విభాగం అధ్యాపకులు డా. ఎస్. నారాయణ గుప్తా, ఇతర అధ్యాపకులుడా. ఆనంద్, డా. విగ్నేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఓదెల లో చెరుకు గణేష్ స్మారకార్థం క్రికెట్ టోర్నమెంట్

మండలాల స్థాయి క్రికెట్ క్రీడాకారులకు అవకాశం






**పోరు తెలంగాణ ఓదెల ప్రతినిధి రవీంద్ర చారి** : పెద్దపల్లి జిల్లా ఓదెల మండల కేంద్రంలో చెరుకు గణేష్ స్మారకార్థం మండలాల స్థాయి క్రికెట్ టోర్నమెంట్ నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. యువ క్రీడాకారుల్లో క్రీడా స్ఫూర్తిని పెంపొందించడంతో పాటు ప్రతిభను వెలికితీసే లక్ష్యంతో ఈ టోర్నమెంట్‌ను నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. టోర్నమెంట్‌లో పాల్గొనదలచిన జట్లు రూ. 1,200 ఎంట్రీ ఫీజు చెల్లించి తమ పేర్లను నమోదు చేసుకోవాలని నిర్వాహకులు సూచించారు. టోర్నమెంట్‌లో ప్రతిభ కనబరిచి విజేతగా నిలిచే జట్టుకు ప్రథమ బహుమతిగా రూ. 15,000, ద్వితీయ స్థానంలో నిలిచే జట్టుకు రూ. 10,000 నగదు బహుమతి అందజేయనున్నట్లు తెలిపారు. పోటీల్లో క్రీడాకారులు క్రమశిక్షణతో పాల్గొని టోర్నమెంట్‌ను విజయవంతం చేయాలని నిర్వాహకులు కోరారు. ఓదెల, కాల్వ శ్రీరాంపూర్ మండలాల పరిధిలోని క్రికెట్ జట్లు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. మరిన్ని వివరాలు, జట్టు నమోదు కోసం సంప్రదించవలసిన నంబర్లు: 77998 75143, 89786 88431, 75691 75264.

# వేంపల్లి గ్రామంలో సమాజ సేవకై తనదైన శైలిలో సేవలు అందిస్తున్న దశరథ్

ప్రత్యేక అభినందనలు తెలిపిన సర్పంచ్,విడిసి సభ్యులు, గ్రామస్తులు



**పోరు తెలంగాణ ప్రతినిధి (భూమేశ్వర్) :** ముప్కాల్ మండలంలోని వేంపల్లి గ్రామంలో సమాజ సేవలో ట్రాక్టర్ యజమాని దశరథ్ విస్తృత సేవలు అందిస్తున్నారు. గ్రామానికి చెందిన దశరత్ అనే వ్యక్తి వేంపల్లి గ్రామంలో రోడ్డు పైన ఎక్కడైనా గుంతలు ఏర్పడిన వాటిని తన ట్రాక్టర్ తో గుంతలలో పక్కన ఉన్న మట్టిని నింపి మరమ్మత్తులు చేపడుతాడు. రోడ్డుకు క్రాసింగ్ వద్ద ఉన్న పిచ్చి మొక్కలు,ఇతర చెట్లను తొలగించి మానవత్వం చాటుతున్నారు. వాహన దారులు,గ్రామస్తులు ఇబ్బంది పడకుండా తన మంచి ఆలోచనలతో ఇలాంటి సమాజ సేవ చేయడం పట్ల దశరథ్ ను స్థానిక సర్పంచ్ మహేష్ యాదవ్,విడిసి సభ్యులు, గ్రామస్తులు అభినందిస్తూ గ్రామం పట్ల ప్రత్యేక హర్ష వ్యక్తం చేస్తున్నారు.

# జెన్కో ఉద్యోగులు, ఆర్టిజన్లకు జెనరేటింగ్ ఇన్సెంటివ్ వెంటనే చెల్లించాలి

దసరా, దీపావళి పండుగల నేపథ్యంలో 15 రోజుల్లో చెల్లించాలి

టీజీ జెన్కో సీఎండీకి వినతి లేఖ పంపిన విద్యుత్ ఉద్యోగుల సంఘం




**కొత్తగూడెం ఆర్సీ/పాల్వంచ, అక్టోబర్ 07(పోరు తెలంగాణ ప్రతినిధి,జివిరత్నం) :** టీజీ జెన్కోలో పనిచేస్తున్న ఉద్యోగులు, ఆర్టిజన్లకు 2025--26 సంవత్సరానికి సంబంధించిన జెనరేటింగ్ ఇన్సెంటివ్‌ను వెంటనే చెల్లించాలని తెలంగాణ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూనియన్ (హెచ్-142) రాష్ట్ర అధ్యక్షుడు కె.వి. రామారావు డిమాండ్ చేశారు. దసరా, దీపావళి పండుగలను పురస్కరించుకుని ఇన్సెంటివ్‌ను 15 రోజుల్లోగా చెల్లించేలా చర్యలు తీసుకోవాలని కోరుతూ టీజీ జెన్కో సీఎండీ డా.హరీష్‌కు వినతి లేఖ పంపినట్లు ఆయన తెలిపారు. బుధవారం పాల్వంచ కేటీపీఎస్ ఏ కాలనీలోని సంఘం కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో కె.వి. రామారావు మాట్లాడుతూ.. టీజీ జెన్కోలో పనిచేస్తున్న ఉద్యోగులు, ఆర్టిజన్లకు దసరా, దీపావళి పండుగల సందర్భంగా జెనరేషన్ ఇన్సెంటివ్ చెల్లించడం గత కొంతకాలంగా ఆనవాయితీగా వస్తోందని గుర్తుచేశారు. ఈ ఇన్సెంటివ్ వల్ల ఉద్యోగులు, కార్మికులు తమ కుటుంబ సభ్యులతో పండుగలను సంతోషంగా జరుపుకునేందుకు ఆర్థికంగా కొంత వెసులుబాటు కలుగుతుందని పేర్కొన్నారు. ప్రస్తుతం పండుగలు సమీపిస్తున్న నేపథ్యంలో ఉద్యోగులు, ఆర్టిజన్ల కుటుంబాల అవసరాలను దృష్టిలో ఉంచుకుని 2025--26 జెనరేటింగ్ ఇన్సెంటివ్ చెల్లింపులో ఎలాంటి జాప్యం చేయకుండా తక్షణమే చర్యలు చేపట్టాలని ఆయన కోరారు. ఉద్యోగుల సంక్షేమం, వారి కుటుంబాల పండుగ ఆనందాన్ని దృష్టిలో ఉంచుకుని యాజమాన్యం సానుకూలంగా స్పందించాలని విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో శ్రీనివాసచారి, సత్యరాజ్, స్టీవెన్, వెంపటి వెంకటేశ్వర్లు, షేక్ సయ్యద్, తోలెం కోటేశ్వరరావు, వేణుకుమార్ తదితరులు పాల్గొన్నారు.

# మద్దతు ధరల పేరిట రైతులకు మోసం

సీతారామ సాగు జలాలు ఈ జిల్లా రైతుల హక్కు.

కరువు పరిస్థితుల్లో నష్టపోయిన రైతులకు పరిహారం చెల్లించాలి.

రైతు సమస్యలపై పోరాటాలు ఉధృతం చేస్తాం.

ఏఐకేఎస్ రాష్ట్ర అధ్యక్షులు భాగం హేమంతరావు.



**కొత్తగూడెం ఆర్సీ/పాల్వంచ, అక్టోబర్ 07(పోరు తెలంగాణ ప్రతినిధి,జివిరత్నం):** కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధరలతో రైతులకు తీవ్ర నష్టం వాటిల్లుతోందని, మద్దతు ధరల పేరిట రైతాంగాన్ని నిలువునా మోసం చేస్తున్నారని ఏఐకేఎస్ రాష్ట్ర అధ్యక్షులు భాగం హేమంతరావు విమర్శించారు. తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం (ఏఐకేఎస్) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా విస్తృత కౌన్సిల్ సమావేశం బుధవారం పాల్వంచలోని సి.ఆర్. భవన్‌లో నిర్వహించారు. ఈ సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల రైతు వ్యతిరేక విధానాల వల్ల వ్యవసాయ రంగం తీవ్ర సంక్షోభంలో కూరుకుపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. సీతారామ ప్రాజెక్టు వల్ల ఈ ప్రాంత రైతులకు తీవ్ర అన్యాయం జరుగుతోందని, ప్రాజెక్టు ద్వారా స్థానిక ఆయకట్టుకు రావాల్సిన సాగునీటి హక్కులను కాలరాస్తున్నారని మండిపడ్డారు. కరువు పరిస్థితులు నెలకొన్న నేపథ్యంలో పంట నష్టపోయిన అన్నదాతలకు తక్షణమే నష్టపరిహారం చెల్లించి ఆదుకోవాలని డిమాండ్ చేశారు. అర్హులైన ప్రతి రైతుకూ ఎలాంటి కోతలు లేకుండా రైతు భరోసా సాయాన్ని విడుదల చేయడంతో పాటు చివరి ఆయకట్టు వరకు సీతారామ ప్రాజెక్టు ద్వారా నిరంతర సాగునీరు అందించాలని కోరారు. పాలకుల నిర్లక్ష్య వైఖరిపై రాజీలేని పోరాటాలు సాగించాల్సిన బాధ్యత మనపై ఉందని, రైతు హక్కుల సాధనకు గ్రామస్థాయిలో సంఘాన్ని బలోపేతం చేసి ఐక్య ఉద్యమాలను ఉధృతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో ఏఐకేఎస్ జిల్లా కార్యదర్శి ముత్యాల విశ్వనాథం, కల్లూరి వెంకటేశ్వర్లు, చంద్ర నరేంద్ర కుమార్, తాటి వెంకటేశ్వర్లు, వీసంశెట్టి పూర్ణచంద్రరావు, వాడే లక్ష్మి, వైఎస్ గిరి, కుమారి హనుమంతరావు, నరాటి రమేష్, చర్ప నాగేశ్వరరావు, కమటం సురేష్, కొంగర అప్పారావు, రంజిత్, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు నాణ్యమైన విద్య, పౌష్టికాహారం అందించాలి

జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి. చంద్రయ్య





**పోరు తెలంగాణ మంచిర్యాల జిల్లా,అక్టోబర్ 7, 2026 :** విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు ప్రభుత్వం నిర్దేశించిన మెనూ ప్రకారం సకాలంలో పౌష్టికాహారం అందేలా చర్యలు తీసుకోవాలని జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి.చంద్రయ్య అన్నారు. బుధవారం జిల్లాలోని జైపూర్ మండలం ఇందారం గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను మండల పరిషత్ అభివృద్ధి అధికారి శ్రీపతి బాపు రావు, మండల విద్యాధికారి, గ్రామ సర్పంచ్ ఫయాజ్ లతో కలిసి సందర్శించి పాఠశాలలోని తరగతి గదులు, రిజిస్టర్లను తనిఖీ చేసి పాఠశాలలో నిర్వహిస్తున్న సమ్మేటివ్ అసెస్మెంట్ పరీక్ష తీరును పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థుల అభ్యాసన సామర్థ్యాన్ని అంచనా వేసే పరీక్షలను సమర్థవంతంగా నిర్వహించాలని తెలిపారు. విద్యార్థులకు పాఠ్యాంశాలు సులభంగా అర్థమయ్యే విధంగా బోధించాలని, ప్రతి విద్యార్థి విద్యా పురోగతిపై ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ చూపాలని తెలిపారు. తరగతిలో వెనుకబడిన విద్యార్థులను గుర్తించి, వారికి ప్రత్యేక బోధన అందిస్తూ విద్యా ప్రమాణాలను మెరుగుపరచాలని సూచించారు. పాఠశాలలో విద్యార్థులకు అందిస్తున్న మధ్యాహ్న భోజనం నాణ్యతను పర్యవేక్షించాలని, ప్రభుత్వం నిర్దేశించిన మెనూ ప్రకారం పౌష్టికాహారం సకాలంలో అందేలా సంబంధిత అధికారులు, సిబ్బంది చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# రాహుల్‌గాంధీని నిర్బంధించడం ప్రజాస్వామ్యంపై దాడి

బీజేపీ పాలనలో ప్రజాస్వామ్య హక్కులను కాలరాస్తున్నారు

సీఈసీ జ్ఞానేశ్వర్ కుమార్ రాజీనామా చేయాలి:

కొత్వాల శ్రీనివాసరావు



**కొత్తగూడెం ఆర్సీ/పాల్వంచ, అక్టోబర్ 07(పోరు తెలంగాణ ప్రతినిధి,జివిరత్నం) :** కేంద్ర ప్రధాన ఎన్నికల కమిషనర్ (సీఈసీ) జ్ఞానేశ్వర్ కుమార్ రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ ఢిల్లీలో ప్రజాస్వామ్యబద్ధంగా నిరసన చేపట్టిన ఏఐసీసీ నేత, ప్రతిపక్ష నాయకుడు రాహుల్‌గాంధీ, కాంగ్రెస్ ఎంపీ ప్రియాంకగాంధీతో పాటు విపక్ష నేతలను పోలీసులు నిర్బంధించడం ప్రజాస్వామ్యంపై ప్రత్యక్ష దాడి అని రాష్ట్ర మార్క్‌ఫెడ్ మాజీ డైరెక్టర్, డీసీఎంఎస్ మాజీ చైర్మన్, పాల్వంచ సొసైటీ అధ్యక్షుడు కొత్వాల శ్రీనివాసరావు తీవ్రంగా ఖండించారు. రాహుల్‌గాంధీని అక్రమంగా నిర్బంధించడం ద్వారా కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం తన నిరంకుశ వైఖరిని మరోసారి బయటపెట్టుకుందని కొత్వాల ఆరోపించారు. ప్రజాస్వామ్యంలో ఎన్నికల వ్యవస్థపై ప్రశ్నలు లేవనెత్తడం, ప్రజా సమస్యలపై నిరసన వ్యక్తం చేయడం ప్రతి పౌరుడికి రాజ్యాంగం కల్పించిన హక్కు అని పేర్కొన్నారు. ఢిల్లీలో ఎన్నికల సంఘం కార్యాలయం వైపు శాంతియుతంగా నిరసనకు వెళుతున్న రాహుల్‌గాంధీని పోలీసులు అడ్డుకుని అదుపులోకి తీసుకోవడం అత్యంత దురదృష్టకరమన్నారు. రాహుల్‌గాంధీ పేరు చెబితేనే కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వానికి భయం పట్టుకుంటోందని కొత్వాల విమర్శించారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో చోటుచేసుకుంటున్న అవకతవకలను ప్రశ్నిస్తూ రాహుల్‌గాంధీ ప్రజల తరఫున పోరాడుతున్నారని, ఆయన ఉద్యమానికి దేశవ్యాప్తంగా ప్రజలు, యువత స్వచ్ఛందంగా మద్దతు ఇస్తున్నారని తెలిపారు "ప్రజాస్వామ్యాన్ని కాపాడటానికి ప్రశ్నిస్తే నిర్బంధిస్తారా? ప్రజల గొంతును అణచివేయడం ద్వారా సమస్యలు పరిష్కారం కావు" అని కొత్వాల పేర్కొన్నారు. రాహుల్‌గాంధీపై తీసుకున్న చర్యలు కేంద్ర ప్రభుత్వ అసహనానికి నిదర్శనమని అన్నారు. ప్రజల ఓటు హక్కు, రాజ్యాంగ విలువలు, ప్రజాస్వామ్య వ్యవస్థ పరిరక్షణ కోసం కాంగ్రెస్ పార్టీ నిరంతరం పోరాడుతుందని స్పష్టం చేశారు.

**సీఈసీ రాజీనామా చేయాలి**

కేంద్ర ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్వర్ కుమార్ వెంటనే రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ ఏఐసీసీ, టీపీసీసీ పిలుపు మేరకు భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోనూ ఆందోళన కార్యక్రమాలు కొనసాగుతున్నాయని కొత్వాల తెలిపారు. ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం జరుగుతున్న ఈ ఉద్యమానికి కాంగ్రెస్ కార్యకర్తలు, ప్రజాస్వామ్యవాదులు, అన్ని వర్గాల ప్రజలు సంపూర్ణ మద్దతు ఇవ్వాలని ఆయన పిలుపునిచ్చారు.

# పట్టణంలో రహదారుల ఆధునీకరణే లక్ష్యం

గత పాలకుల నిర్లక్ష్యంతోనే రాకపోకలకు కష్టాలు.

పనుల్లో నాణ్యతా ప్రమాణాలు పాటించాలి.

నూతన కమ్యూనిటీ హాల్‌ను సద్వినియోగం చేసుకోవాలి.

మౌలిక వసతుల కల్పనకు నిరంతర కృషి.

కొత్తగూడెం శాసనసభసభ్యులు కూనంనేని సాంబశివరావు.





**కొత్తగూడెం ఆర్సీ/పాల్వంచ, అక్టోబర్ 07(పోరు తెలంగాణ ప్రతినిధి,జివిరత్నం):** ఇబ్బందులు కలగకుండా పట్టణంలో రహదారుల ఆధునీకరణను వేగవంతంగా పూర్తి చేయడమే ప్రధాన ఎజెండాగా లక్ష్యాలు నిర్దేశించుకుని పూర్తి చేస్తున్నామని కొత్తగూడెం శాసనసభసభ్యులు కూనంనేని సాంబశివరావు స్పష్టం చేశారు. పాల్వంచ పట్టణ నడిబొడ్డున ఉన్న ప్రధాన కూడలి అంబేద్కర్ సెంటర్ రోడ్లు పూర్తిగా ధ్వంసమై రాకపోకలు తీవ్ర ఇబ్బందికరంగా మారిన నేపథ్యంలో రూ 25లక్షలతో రోడ్ల అభివృద్ధి పనులకు బుధవారం ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటైన సభలో కూనంనేని సాంబశివరావు మాట్లాడుతూ గత పాలకులు ప్రజా అవసరాలను, మౌలిక సమస్యలను ఏమాత్రం పట్టించుకోకుండా నిర్లక్ష్యంగా పాలన సాగించడం వల్లే ప్రధాన రహదారులు గుంతలమయమై ఇలాంటి దుస్థితి దాపురించిందని విమర్శించారు. నిత్యం రద్దీగా ఉండే అంబేద్కర్ సెంటర్ మార్గంలో ప్రజలు, వాహనదారులు పడుతున్న అవస్థలను గుర్తించి తక్షణమే రోడ్ల పునర్నిర్మాణానికి శ్రీకారం చుట్టినట్లు వివరించారు. చేపట్టిన రహదారి నిర్మాణ పనుల్లో ఎక్కడా రాజీ పడకుండా పక్కాగా నాణ్యతా ప్రమాణాలు పాటించాలని, అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ నిర్ణీత గడువులోగా పనులు పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని ఆదేశించారు. అనంతరం నవభారత్ సీఎస్ఆర్ నిధులతో శేఖరం బంజరలో రూ 27లక్షలతో నూతనంగా నిర్మించిన కమ్యూనిటీ హాల్ భవనాన్ని ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రజల సౌకర్యార్థం నూతనంగా అందుబాటులోకి వచ్చిన కమ్యూనిటీ హాల్‌ను స్థానికులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ప్రజా అవసరాలకు అనుగుణంగా నియోజకవర్గ పరిధిలో నిరంతరం మౌలిక వసతుల కల్పనకు ప్రాధాన్యతనిస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేషన్ మేయర్ మూడ్ గణేష్ డిప్యూటీ మేయర్ సిరిపురపు లలిత కుమారి, కార్పొరేషన్ కమిషనర్ కె సుజాత, నవభారత అధికారులు శ్రీనివాసరెడ్డి, శ్రీనివాస్, మూర్తి, సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు అడుసుమిల్లి సాయిబాబా వీసంశెట్టి పూర్ణచంద్రరావు ఉప్పుశెట్టి రాహుల్, కార్పొరేటర్లు వీసంశెట్టి విశ్వేశ్వరరావు గుర్రం వెంకటేశ్వర్లు, గొర్లె అన్నపూర్ణ, బండి నరసింహ, కాల్వ భాస్కర్, గుణచరిత, బాలు నాయక్, కాంగ్రెస్ నాయకులు మహీపతి రామలింగం, టీడీపీ నాయకులు కనగాల అనంతరాములు, సీపీఐ నాయకులు నిమ్మల రాంబాబు, డి సుధాకర్, శనగారపు శ్రీనివాసరావు, గొర్లె నరేష్, నామ పండు, నూనావత్ దినేష్, వాడే లక్ష్మి, వజ్జ రాజేశ్వరి, ఎండి యూసుఫ్, సత్యనారాయణ చారి, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల అభివృద్ధికి అందరి సమన్వయంతో కృషి

రాజకీయాలకు అతీతంగా కలిసి రావాలి

రాష్ట్ర కార్మిక, ఉపాధి శిక్షణ, కర్మాగార, గనులు భూగర్భ శాఖ మంత్రి గడ్డం వివేకానంద





**పోరు తెలంగాణ మంచిర్యాల,అక్టోబర్ 7, 2026 ;** ప్రజా సంక్షేమం, గ్రామాల అభివృద్ధి కోసం ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలకు ప్రజలందరూ రాజకీయాలకు అతీతంగా సహకరించాలని రాష్ట్ర కార్మిక, ఉపాధి శిక్షణ, కర్మాగార, గనులు భూగర్భ శాఖ మంత్రి గడ్డం వివేకానంద అన్నారు. బుధవారం జిల్లాలోని మందమర్రి మండలం వెంకటాపూర్ గ్రామంలో విద్యుత్ సబ్ స్టేషన్ నిర్మాణానికి ఎస్.ఈ. బానోత్ రాజన్న, మండల తహసిల్దార్ సతీష్, మండల పరిషత్ అభివృద్ధి అధికారి రాజేశ్వర్, స్థానిక ప్రజా ప్రతినిధులతో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రికి మాట్లాడుతూ గ్రామంలో విద్యుత్ సదుపాయాల విస్తరణ, రహదారుల అభివృద్ధి, పేదలకు సంక్షేమ పథకాల అమలు తదితర కార్యక్రమాలను సమన్వయంతో ముందుకు తీసుకు వెళ్ళవలసిన అవసరం ఉందని తెలిపారు. గ్రామంలో 33 కె.వి. విద్యుత్ సబ్‌స్టేషన్ ఏర్పాటు ఎంతో ముఖ్యమైన అభివృద్ధి కార్యక్రమమని, సబ్‌స్టేషన్ ఏర్పాటుకు భూమి కేటాయింపు విషయంలో కొందరు అభ్యంతరాలు వ్యక్తం చేస్తున్నారని, కొందరు గ్రామస్తులు భూమి విషయమై తమను కలిసి విజ్ఞప్తి చేశారని, గ్రామ ప్రజల భవిష్యత్ అవసరాలను దృష్టిలో ఉంచుకుని అందరి సహకారంతో సమస్యను పరిష్కరించుకోవాలని సూచించారు. భవిష్యత్‌లో పెరుగుతున్న విద్యుత్ అవసరాలను ముందుగానే అంచనా వేసి సబ్‌స్టేషన్లను ఏర్పాటు చేస్తున్నామని, ఈ క్రమంలో సుమారు 3 కోట్ల రూపాయల వ్యయంతో సబ్ స్టేషన్ ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. అర్హులైన పేద కుటుంబాలకు ఉచిత విద్యుత్ కనెక్షన్లు అందించడంతో పాటు ఉచిత విద్యుత్ పథకాల ద్వారా పేదలపై ఆర్థిక భారం తగ్గిస్తున్నామని తెలిపారు. ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా పేద కుటుంబాలకు పక్కా ఇళ్లు నిర్మించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని,. గ్రామంలో 32 ఇందిరమ్మ ఇళ్లు మంజూరయ్యాయని, అర్హులైన ప్రతి కుటుంబానికి ఇండ్లు అందేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. మంజూరైన ఇళ్ల నిర్మాణం ప్రారంభించని లబ్ధిదారులను గుర్తించి, ప్రభుత్వ సహకారంతో ఇండ్ల నిర్మాణం పూర్తయ్యేలా అధికారులు చర్యలు తీసుకోవాలని సూచించారు. పేద ప్రజలకు సామాజిక భద్రత కల్పించడంలో భాగంగా గ్రామానికి 38 పెన్షన్లు మంజూరయ్యాయని, అర్హులైన 38 మంది లబ్ధిదారులకు పెన్షన్లు అందనున్నాయని తెలిపారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, పేదలకు ఉచిత విద్యుత్, ఇందిరమ్మ ఇళ్లు, పెన్షన్లు తదితర సంక్షేమ కార్యక్రమాలను ప్రభుత్వం అమలు చేస్తుందని తెలిపారు. పిల్లలకు నాణ్యమైన విద్య అందించడం ద్వారా వారు భవిష్యత్‌లో ఉన్నత స్థాయికి ఎదిగి మంచి ఉద్యోగాలు పొందే అవకాశం ఉంటుందని, రాష్ట్ర ప్రభుత్వం విద్యారంగ అభివృద్ధికి అధిక ప్రాధాన్యత ఇస్తుందని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలలలో 10 వేల మంది ఉపాధ్యాయులను నియమించడం జరిగిందని, విద్యా ప్రమాణాలను మెరుగుపరచడంతో పాటు విద్యార్థులకు మెరుగైన మౌలిక వసతులు కల్పించేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. నియోజకవర్గంలో సుమారు 100 కోట్ల రూపాయల వ్యయంతో ప్రత్యేక పాఠశాల ఏర్పాటు కానుందని, సిబిఎస్ఈ/రెసిడెన్షియల్ విద్యా సదుపాయాలతో సుమారు 2 వేల 500 మంది విద్యార్థులకు వసతితో కూడిన విద్యా సంస్థ ఏర్పాటు చేసేందుకు చర్యలు కొనసాగుతున్నాయని, ఈ అవకాశాలను స్థానిక విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకం ద్వారా అర్హులైన లబ్ధిదారులకు 10 లక్షల రూపాయల వరకు కార్పొరేట్ స్థాయి ఉచిత వైద్య సదుపాయం అందించడం జరుగుతుందని, చికిత్స ఖర్చులు పెరిగిన సందర్భాలలో పేదలపై భారం పడకుండా ముఖ్యమంత్రి సహాయనిధి నుండి ఆర్థిక సహాయం అందిస్తున్నామని తెలిపారు. ప్రజలు చిన్నచిన్న వైద్య అవసరాల కోసం దూర ప్రాంతాలకు వెళ్లవలసిన పరిస్థితి లేకుండా స్థానికంగానే మెరుగైన వైద్య సదుపాయాలు అందుబాటులోకి తీసుకురావడానికి ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని తెలిపారు. గ్రామాలలో రహదారుల అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారిస్తుందని, ఎం.ఎల్.ఎ. కాలనీ నుండి ఆర్కె-5 వరకు సుమారు 4.7 కిలోమీటర్ల రహదారి నిర్మాణానికి 4.85 కోట్ల రూపాయల నిధులు మంజూరు చేయడం జరిగిందని, రాబోయే రోజులలో గ్రామంలోని అన్ని ప్రాంతాలలో అవసరమైన రహదారులను అభివృద్ధి చేసేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. గ్రామాలలో రాత్రివేళ ప్రజలకు మెరుగైన వెలుతురు, భద్రత కల్పించేందుకు హైమాస్ లైట్లను ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. అవసరమైన ప్రాంతాలను గుర్తించి దశలవారీగా హైమాస్ లైట్లను ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. యువతకు స్థానికంగా మాత్రమే కాకుండా అంతర్జాతీయ స్థాయిలో మెరుగైన ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు ప్రత్యేక శిక్షణ కార్యక్రమాలను చేపడుతున్నామని తెలిపారు. డ్రైవింగ్ తదితర నైపుణ్యాలు కలిగిన యువత కొంతకాలం అనుభవం సంపాదించడంతో పాటు విదేశీ భాషలను నేర్చుకుంటే మంచి ఉద్యోగ అవకాశాలు పొందవచ్చని, జర్మన్ భాషలో శిక్షణ అందించి, జర్మనీలో ఉద్యోగ అవకాశాలు కల్పించే కార్యక్రమాన్ని చేపడుతున్నామని తెలిపారు. ఇప్పటికే సుమారు 70 మంది యువతకు జర్మన్ భాషలో శిక్షణ కొనసాగుతోందని, పలువురు 4 నెలలుగా శిక్షణ పొందుతున్నారని, మరో 3, 4 నెలలలో శిక్షణ పూర్తి చేసిన వారికి జర్మనీలో ఉద్యోగ అవకాశాలు కల్పించే దిశగా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. నస్పూర్ మండల కేంద్రంలో జరిగిన రహదారి ప్రమాదంలో మృతి చెందిన వెంకటాపూర్ గ్రామస్థుల మృతికి సంతాపంగా మంత్రి, ప్రజాప్రతినిధులు, అధికారులు, గ్రామస్థులు రెండు నిమిషాలు మౌనం పాటించి మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. అనంతరం మందమర్రి మున్సిపల్ పరిధిలోని 24 వార్డులకు సంబంధించి సుమారు 15 కోట్ల రూపాయల యు.ఐ.డి.ఎఫ్. నిధులతో 14వ వార్డులో అభివృద్ధి పనులకు మున్సిపల్ కమిషనర్ రాయలింగు తో కలిసి శంకుస్థాపన చేశారు. ప్రజలకు అవసరమైన మౌలిక వసతులను దశల వారీగా కల్పించేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. సుమారు 40 కోట్ల రూపాయలతో వివిధ అభివృద్ధి పనులు త్వరలో ప్రారంభం కానున్నాయని తెలిపారు. పట్టణ ప్రజలకు స్వచ్ఛమైన త్రాగునీరు అందించేందుకు అమృత్ పథకం ద్వారా ఇంటింటికీ నల్లా కనెక్షన్లు అందించే కార్యక్రమం కొనసాగుతుందని, పట్టణంలో పారిశుద్ధ్యాన్ని మెరుగుపరిచేందుకు సి.సి. మురుగు కాలువల నిర్మాణానికి చర్యలు చేపట్టడం జరుగుతుందని తెలిపారు. మందమర్రి పట్టణాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేసి ప్రజలకు మెరుగైన మౌలిక వసతులు, త్రాగునీరు, డ్రైనేజీ సదుపాయాలు అందించేందుకు కృషి చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

# వన్యప్రాణి వారోత్సవాల సందర్భంగా విద్యార్థులకు క్షేత్ర సందర్శన



**పోరు తెలంగాణ జన్నారం:** వన్యప్రాణి వారోత్సవాలను పురస్కరించుకొని శ్రీకృష్ణవేణి టాలెంట్ స్కూల్ ఆధ్వర్యంలో హైస్కూల్‌కు చెందిన 50 మంది విద్యార్థులకు క్షేత్ర సందర్శన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జన్నారం రేంజ్ అటవీశాఖ సిబ్బంది, పాఠశాల ఉపాధ్యాయులు, ఎన్‌అషీం NGO ప్రతినిధులు, బేస్ క్యాంప్ సిబ్బంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులకు అడవులు, వన్యప్రాణుల సంరక్షణ ప్రాముఖ్యతతో పాటు ప్రకృతి పరిరక్షణ ఆవశ్యకతపై అవగాహన కల్పించారు. అడవులు, వన్యప్రాణులు పర్యావరణ సమతుల్యతకు ఎంతగానో దోహదపడతాయని, వాటి సంరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని వివరించారు. అలాగే విద్యార్థులు ప్రకృతి, అడవులు మరియు వన్యప్రాణుల సంరక్షణలో భాగస్వాములు కావడానికి చేపట్టాల్సిన చర్యలను వివరించారు. ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించడం, అడవులను కాపాడటం, వన్యప్రాణులకు హాని కలిగించకుండా ఉండటం, ప్రకృతి పట్ల బాధ్యతాయుతంగా వ్యవహరించడం వంటి అంశాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ క్షేత్ర సందర్శన ద్వారా విద్యార్థుల్లో ప్రకృతి పట్ల ప్రేమ, పర్యావరణ పరిరక్షణపై అవగాహన, వన్యప్రాణుల సంరక్షణ పట్ల బాధ్యతాభావాన్ని పెంపొందించేందుకు కృషి చేశారు. పుస్తకాల్లో నేర్చుకున్న విషయాలను ప్రత్యక్షంగా ప్రకృతితో అనుసంధానం చేసుకునే అవకాశం విద్యార్థులకు లభించింది. ఈ కార్యక్రమంలో జన్నారం రేంజ్ అటవీశాఖ సిబ్బంది, ఎన్‌అషీం చీ+హా ప్రతినిధి డా. వెంకట్, శ్రీకృష్ణవేణి టాలెంట్ స్కూల్ ఉపాధ్యాయులు, 50 మంది విద్యార్థులు, బేస్ క్యాంప్ సిబ్బంది పాల్గొన్నారు.

# విద్యార్థులకు సకల సదుపాయాలతో కూడిన నాణ్యమైన విద్య

## రాష్ట్ర కార్మిక, ఉపాధి శిక్షణ, కర్మాగార, గనులు భూగర్భ శాఖ మంత్రి గడ్డం వివేకానంద





**పోరు తెలంగాణ మంచిర్యాల జిల్లా,అక్టోబర్ 7, 2026 :** ప్రభుత్వ పాఠశాలలు, సంక్షేమ వసతి గృహాలలో చదువుతున్న విద్యార్థినీ, విద్యార్థులకు సకల సదుపాయాలతో కూడిన నాణ్యమైన విద్య అందించే దిశగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని రాష్ట్ర కార్మిక, ఉపాధి శిక్షణ, కర్మాగార, గనులు భూగర్భ శాఖ మంత్రి గడ్డం వివేకానంద అన్నారు. బుధవారం జిల్లాలోని చెన్నూర్ మండల కేంద్రంలో గల ప్రభుత్వ గిరిజన బాలుర ఆశ్రమ ఉన్నత పాఠశాలలో అదనపు గదులు, పూర్తి చేయబడిన మరుగుదొడ్లు, స్నానప గదులను గిరిజన సంక్షేమ అధికారి సురేష్, మున్సిపల్ కమిషనర్ మారుతి ప్రసాద్, చైర్మన్ పెద్దింటి పద్మ, మార్కెట్ కమిటీ చైర్మన్ మహేష్ ప్రసాద్, అధికారులు, ప్రజా ప్రతినిధులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి మాట్లాడుతూ ప్రభుత్వ విద్యా సంస్థలలో విద్యార్థులకు అవసరమైన సకల సదుపాయాలు కల్పించి నాణ్యమైన విద్య అందించే దిశగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఈ క్రమంలో చెన్నూర్ లోని గిరిజన బాలుర ఆశ్రమ ఉన్నత పాఠశాలలో 38 లక్షల రూపాయల డి.ఎం.ఎఫ్.టి. నిధులతో ప్రభుత్వ గిరిజన బాలుర ఆశ్రమ పాఠశాలలో అదనపు తరగతి గదుల మిగిలిన నిర్మాణ పనులు, 35 లక్షల రూపాయల సి.ఎస్.ఆర్. నిధులతో అదనపు గదులు, ప్రధాన, సాధారణ మరమ్మత్తులు, మరుగుదొడ్లు, స్నానపు గదుల పనులు చేపట్టి పూర్తి చేయడం జరిగిందని తెలిపారు. విద్యా రంగాన్ని మరింత బలోపేతం చేస్తూ రాష్ట్ర వ్యాప్తంగా సుమారు 10 వేల మంది ఉపాధ్యాయులను నియమించడం ద్వారా ప్రభుత్వ విద్యా సంస్థలలో నాణ్యమైన విద్య అందించడం జరుగుతుందని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలలో విద్యార్థులకు 2 జతల ఏకరూప దుస్తులు, మెనూ ప్రకారం పోషక విలువలతో కూడిన ఆహారం, శుద్ధమైన త్రాగునీరు, నోట్ పుస్తకాలు, పాఠ్యపుస్తకాలు అందించడం జరుగుతుందని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలు, సంక్షేమ వసతి గృహాలను పూర్తి స్థాయిలో అభివృద్ధి చేసి విద్యార్థులకు అన్ని సదుపాయాలతో కూడిన నాణ్యమైన విద్య అందించడం జరుగుతుందని తెలిపారు. ఈ క్రమంలో విద్యార్థులు ప్రభుత్వం కల్పిస్తున్న అవకాశాలను వినియోగించుకొని, క్రమశిక్షణ, ఏకాగ్రతతో చదివి వార్షిక పరీక్షలలో మంచి మార్కులు సాధించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# పత్తి చేలపై పందుల దండు

## రైతుకు మిగిలేది కన్నీరే....
## పంట చేతికొచ్చే వేళ విధ్వంసం....
## కరువు, వర్షాభావంతో మరో దెబ్బ....
## అధికారుల దృష్టికి తీసుకెళ్లినా పరిష్కారం లేదంటున్న రైతులు....



**పోరు తెలంగాణ అక్టోబర్ 07: కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి :** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లాలోని ఒకవైపు పంట లకు సరిపడా వర్షాలు లేక మరోవైపు అడవి పందుల బెడద. అప్పులు చేసి సాగు చేసిన పత్తి పంటను కళ్లెదుటే అడవి పందులు ధ్వంసం చేస్తుండటంతో కొముురం భీం ఆసిఫాబాద్ జిల్లాలో రైతులు ఆందోళన చెందుతున్నారు. ముఖ్యంగా అటవీ ప్రాంతాలకు ఆనుకుని ఉన్న పత్తి చేలలో పందుల గుంపులు చొరబడి మొక్కలను పెకిలించడం, కాయలను తినేయడం, పంటను తొక్కేయడంతో తీవ్ర నష్టం వాటిల్లుతోందని రైతులు వాపోతున్నారు.

**రాత్రింబవళ్లు కాపలా..**

పత్తి పంట కాయ దశకు చేరడంతో అడవి పందుల బెడద మరింత పెరిగిందని రైతులు చెబుతున్నారు. గుంపులుగా పొలాల్లోకి ప్రవేశిస్తున్న పందులను తరిమేందుకు రాత్రివేళల్లోనూ చేల వద్ద కాపలా కాస్తున్నారు. కంచెలు ఏర్పాటు చేసినా, చీరలు కట్టినా, ఇతర స్థానిక పద్ధతులు అవలంబించినా ఫలితం పెద్దగా ఉండటం లేదని అంటున్నారు. కొన్ని ప్రాంతాల్లో పందులు పొలాల్లోనే తిష్ఠవేసి ఉండటంతో రైతులు చేలలోకి వెళ్లేందుకు సైతం భయపడుతున్న పరిస్థితి నెలకొంది. పంటను కాపాడుకునేందుకు ప్రయత్నిస్తే ప్రాణాలకు ముప్పు ఏర్పడే ప్రమాదం ఉందని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

**పంటతో పాటు ప్రాణభయం**

అడవి పందుల సమస్య కేవలం పంట నష్టానికే పరిమితం కావడం లేదు. జిల్లాలో గతంలో పందుల దాడుల్లో రైతులు గాయపడిన ఘటనలు నమోదయ్యాయి. 2025 డిసెంబరులో తిర్యాణి మండలం గోయగాం వద్ద పొలం నుంచి తిరిగి వస్తున్న రైతు మేక భీమేష్‌పై అడవి పందులు దాడి చేయడంతో తీవ్రంగా గాయపడ్డారు. తొలుత తిర్యాణి ఆసుపత్రికి, అనంతరం మెరుగైన చికిత్స కోసం మంచిర్యాలకు తరలించారు.అదే ఏడాది చింతలమానేపల్లి మండలంలో పొలం నుంచి తిరిగి వస్తున్న దుబ్బుల లక్ష్మి అనే మహిళపై అడవి పంది దాడి చేయడంతో ఆమె మృతి చెందిన ఘటన కూడా చోటుచేసుకుంది. దీంతో పత్తి కోతల సమయంలో కూలీలు, రైతులు చేలలోకి వెళ్లాలంటే భయపడుతున్నారు. పంటను కాపాడుకోవాలా.. ప్రాణాలను కాపాడుకోవాలా.. అన్న పరిస్థితి నెలకొందని రైతులు అంటున్నారు.

**వర్షాభావం.. మరో దెబ్బ**

ఇప్పటికే వర్షాలు సకాలంలో లేకపోవడంతో పత్తి సాగుపై ప్రభావం పడుతోందని రైతులు చెబుతున్నారు. తేమ లోపంతో కొన్ని ప్రాంతాల్లో మొక్కలు వాడిపోతుండగా, పంట చేతికొచ్చే దశలో అడవి పందుల దాడులు మరింత నష్టాన్ని మిగుల్చుతున్నాయి. ప్రకృతి వైపరీత్యాలతో ఇబ్బందులు పడుతున్న రైతులకు అడవి జంతువుల బెడద అదనపు భారంగా మారింది. పెట్టుబడులు పెడుతున్న కొద్దీ నష్టం పెరుగుతోందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

**చట్టంలో వెసులుబాటు ఉన్నా**

అడవి పంది వన్యప్రాణి సంరక్షణ చట్టంలోని షెడ్యూల్‌లో ఉన్న జంతువు. అయితే పంటలకు లేదా మానవ ప్రాణాలకు ప్రమాదకరంగా మారిన వన్యజంతువుల విషయంలో చట్టం నిర్దేశించిన విధానాల ప్రకారం సంబంధిత అటవీ అధికారులకు చర్యలు తీసుకునే అధికారాలు ఉన్నాయి. తెలంగాణ అటవీశాఖ కూడా రాష్ట్రంలో మానవ--వన్యప్రాణి ఘర్షణలకు ప్రధాన కారణాల్లో అడవి పందుల వల్ల వ్యవసాయ, ఉద్యాన పంటలకు కలిగే నష్టాన్ని గుర్తించింది. అందువల్ల రైతులు స్వయంగా పందులను వేటాడటం లేదా హాని చేయడం కాకుండా, అటవీశాఖ ఆధ్వర్యంలో చట్టబద్ధమైన నియంత్రణ చర్యలు చేపట్టాలని నిపుణులు సూచిస్తున్నారు.

**పరిహారానికి మార్గం ఉన్నా.. అవగాహన ఏది?**

తెలంగాణ ప్రభుత్వం 2023లో జారీ చేసిన మార్గదర్శకాల ప్రకారం అడవి శాకాహారి జంతువుల వల్ల వ్యవసాయ, ఉద్యాన పంటలకు నష్టం జరిగితే రైతు ఫొటోలతో పాటు పట్టాదారు పాస్‌బుక్ వివరాలతో సంబంధిత అటవీ అధికారికి సమాచారం ఇవ్వాలి. అనంతరం అటవీ, రెవెన్యూ, వ్యవసాయ/ఉద్యాన శాఖల అధికారులు సంయుక్తంగా పంట నష్టాన్ని పరిశీలించే విధానం ఉంది. అయితే ఈ ప్రక్రియపై క్షేత్రస్థాయిలో రైతులకు తగిన అవగాహన లేదని పలువురు రైతులు చెబుతున్నారు. నష్టం జరిగిన వెంటనే అధికారులకు సమాచారం ఇవ్వడం, పంట నష్టాన్ని నమోదు చేయించుకోవడం వంటి అంశాలపై గ్రామస్థాయిలో అవగాహన కల్పించాలని కోరుతున్నారు.

**బీమాలో కొత్త అవకాశం**

అడవి జంతువుల దాడితో పంట నష్టాన్ని ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన (పి ఎం ఎఫ్ బి వై) కింద అదనపు రక్షణగా గుర్తించే విధానాన్ని కేంద్ర ప్రభుత్వం ఖరీఫ్ 2026 నుంచి అమలు చేయనున్నట్లు ప్రకటించింది. అయితే ఏ రాష్ట్రం, ఏ జిల్లాలో ఏ జంతువుల నష్టాన్ని ఈ కవరేజీలోకి తీసుకోవాలన్నది రాష్ట్ర ప్రభుత్వం నోటిఫై చేయాల్సి ఉంటుంది. నష్టాన్ని నిర్దేశిత విధానంలో నమోదు చేయాల్సి ఉంటుంది. దీంతో ఆసిఫాబాద్ జిల్లాలో అడవి పందుల వల్ల పత్తి పంటకు జరుగుతున్న నష్టాన్ని ఈ అదనపు బీమా రక్షణలోకి తీసుకురావాలన్న డిమాండ్ రైతుల నుంచి వినిపిస్తోంది.

**రైతుల డిమాండ్లు**

అటవీ, వ్యవసాయ, రెవెన్యూ శాఖలతో సంయుక్తంగా పంట నష్టంపై తక్షణ సర్వే చేపట్టాలి. నష్టపోయిన రైతులకు నిబంధనల ప్రకారం పరిహారం అందించాలి.అడవి పందుల నియంత్రణకు శాస్త్రీయ, చట్టబద్ధమైన చర్యలు చేపట్టాలి. పంట రక్షణకు సోలార్ కంచెలు, ఇతర రక్షణ పద్ధతులను రాయితీపై అందించాలి. అడవి పందుల దాడుల నుంచి రైతులు, కూలీల ప్రాణాలకు రక్షణ కల్పించాలి. (పి ఎం ఎఫ్ బి వై)లో అడవి జంతువుల దాడి కవరేజీని జిల్లాలో అమలు చేసే అంశంపై ప్రభుత్వం స్పష్టత ఇవ్వాలి. పంట నష్టం నమోదు, పరిహారం, బీమా ప్రక్రియపై గ్రామాల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలి.

**ఇప్పటికైనా కదలాలి**

పత్తి కోతలు ముమ్మరమయ్యేలోపు సంబంధిత శాఖల అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి పంట నష్టాన్ని అంచనా వేయాలని రైతులు కోరుతున్నారు. వర్షాభావం నుంచి పంటను కాపాడుకునేందుకు పోరాడుతున్న రైతుకు ఇప్పుడు అడవి పందుల బెడద మరో పరీక్షగా మారింది. పంటను కాపాడుకునే బాధ్యత రైతుదే అయినా రైతు ప్రాణాలు, పంటకు రక్షణ కల్పించే బాధ్యత ప్రభుత్వ యంత్రాంగానిదేనని రైతులు స్పష్టం చేస్తున్నారు.

# మణుగూరును అక్రమ ఇసుక, బొగ్గు దుమ్ము మయంచేసి ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్న రేవంత్ ప్రభుత్వం

## భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బిఆర్ఎస్ పార్టీ మాజీ అధ్యక్షులు,పినపాక మాజీ శాసనసభ్యులు రేగా కాంతారావు ఆగ్రహం
## ఈ నెల 10న 'ఛలో మనుగూరు' బంద్ పిలుపు.. పాల్గొనాలని ప్రజాసంఘాలు, ప్రజలకు విజ్ఞప్తి
## అక్రమ ఇసుక రవాణా, బొగ్గు లారీల ధాటికి రోడ్లన్నీ గుంతలమయమై, ఊపిరితిత్తుల వ్యాధులతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.
## కెసిఆర్ హయాంలో వందల కోట్ల రూపాయల నిధులతో సాగిన అభివృద్ధి, నేడు రోడ్లు శుభ్రం చేయడానికి కూడా నోచుకోవడం లేదు.
## జూ=, ఐవీఖి నిధులను సరిగ్గా వినియోగించకుండా రహదారుల నిర్వహణను గాలికి వదిలేశారు.
## 'ఛలో మణుగూరు' పేరుతో భారీ నిరసన, ఇసుక క్వారీల నిర్బంధం మరియు ఎక్కడి లారీలను అక్కడే నిలిపివేసేందుకు పిలుపు.
## పర్యావరణాన్ని కాలుష్యం చేస్తున్న సింగరేణి యాజమాన్యం మరియు ఇసుక కాంట్రాక్టర్లపై NGT (నేషనల్ గ్రీన్ ట్రిబ్యూనల్)ను ఆశ్రయిస్తాం.
## గిరిజన సర్పంచ్‌లను ముందుపెట్టి కాంట్రాక్టర్లు రాజకీయం చేయాలని చూస్తే ఊరుకునేది లేదు.



**భద్రాద్రి కొత్తగూడెం(పోరు తెలంగాణ-పినపాక నియోజకవర్గ ప్రతినిధి-వల్లెపోగు రాము) మణుగూరు అక్టోబర్ 7:-** ప్రజాపాలన పేరుతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం మణుగూరును ఉంచుతుందో, ముంచుతుందో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పష్టం చేయాలని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా దీ=ూ పార్టీ మాజీ అధ్యక్షులు,పినపాక మాజీ శాసనసభ్యులు రేగా కాంతారావు డిమాండ్ చేశారు. మణుగూరులో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఒకపక్క బొగ్గు దుమ్ము, మరోపక్క నిత్యం తిరిగే లారీలు, బస్సుల తాకిడితో ప్రధాన రహదారులతో పాటు కాలనీ రోడ్లు సైతం పూర్తిగా ధ్వంసమయ్యాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. అక్రమ ఇసుక రవాణా వల్ల వాజేడు, వెంకటాపురం, చెర్ల, భద్రాచలం ప్రాంతాల్లో రహదారులు అడ్డగోలుగా గుంతలమయమయ్యాయని, ప్రజలు ఊపిరితిత్తుల వ్యాధుల బారిన పడుతున్నారని తెలిపారు. గత కేసీఆర్ గారి ప్రభుత్వ హయాంలో జిల్లా కలెక్టర్ ఖాతాలో వందలాది కోట్ల రూపాయల నిధులు అందుబాటులో ఉండి అభివృద్ధి పరుగులు తీసేదని, కానీ ప్రస్తుత ప్రభుత్వంలో ఉన్న రోడ్లను శుభ్రం చేసే నాథుడే కరువయ్యాడని విమర్శించారు. సింగరేణి సంస్థకు వచ్చే జూ= నిధులు, జిల్లాకు రావాల్సిన ఐవీఖీ నిధులు ఏమవుతున్నాయో అర్థం కావడం లేదన్నారు. సమస్యల పరిష్కారం కోసం ఈ నెల 10వ తేదీన 'ఛలో మణుగూరు' పిలుపునిస్తున్నట్లు రేగా కాంతారావు ప్రకటించారు. మణుగూరు పట్టణ బంద్‌తో పాటు నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న ఇసుక క్వారీలను నిలిపివేసి, "ఎక్కడ లారీలు అక్కడే" నిర్బంధిస్తామని స్పష్టం చేశారు. దీ=ూ పార్టీ శ్రేణులు, నాయకులు జెండాలు పట్టుకుని పెద్ద ఎత్తున ఈ కార్యక్రమంలో పాల్గొనాలని కోరారు. కాంట్రాక్టర్లు తమ స్వార్థం కోసం గిరిజన సర్పంచ్‌లను ముందుపెట్టి లబ్ధి పొందాలని చూస్తున్నారని, సర్పంచ్‌లు కాంట్రాక్టర్ల బలిపశువులు కావొద్దని సూచించారు. పర్యావరణాన్ని కాలుష్యం చేస్తున్న సింగరేణి సంస్థపై, అక్రమ ఇసుక కాంట్రాక్టర్లపై నేషనల్ గ్రీన్ ట్రిబ్యూనల్ (చీ+ు)లో కేసు నమోదు చేస్తామని హెచ్చరించారు. సింగరేణి సంస్థ వెంటనే తమ అవుట్‌సోర్సింగ్ సిబ్బందితో మనుగూరు ప్రధాన రహదారులను ప్రతిరోజూ శుభ్రం చేయించాలని, పెండింగ్‌లో ఉన్న కాలనీ రోడ్లు, కమలాపురం రహదారి పనులను తక్షణమే పూర్తి చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ప్రజా సమస్యలు తీరేవరకు ఎ పార్టీ ఆధ్వర్యంలో నిరంతర ఆందోళనలు కొనసాగుతాయని ఆయన స్పష్టం చేశారు.

# ఈవీఎం గోదాము వద్ద పటిష్ట భద్రత

## జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కె.హరిత....



**పోరు తెలంగాణ అక్టోబర్ 07: కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి :** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా కేంద్రంలోని ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాల (ఈవీఎం) గోదాము వద్ద పటిష్ట భద్రతా ఏర్పాట్లు చేసినట్లు జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కె.హరిత తెలిపారు. ఈవీఎంల భద్రత విషయంలో ఎలాంటి లోపాలకు తావులేకుండా నిరంతరం పర్యవేక్షణ కొనసాగిస్తున్నట్లు పేర్కొన్నారు.బుధవారం జిల్లా కేంద్రంలోని ఈవీఎం గోదామును కలెక్టర్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా గోదాము సీల్స్ పరిస్థితిని పరిశీలించడంతో పాటు సీసీ కెమెరాల పనితీరు, నిరంతర పర్యవేక్షణ, భద్రతకు సంబంధించిన రికార్డులను పరిశీలించారు. గోదాము పరిసరాల్లో భద్రతా సిబ్బంది విధుల నిర్వహణపై కూడా ఆరా తీశారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఈవీఎం గోదాము వద్ద 24 గంటల పాటు పటిష్ట బందోబస్తు కొనసాగించేలా చర్యలు చేపట్టినట్లు తెలిపారు. సీసీ కెమెరాల ద్వారా గోదాము పరిసరాలను నిరంతరం పర్యవేక్షిస్తున్నామని చెప్పారు. ఈవీఎంల భద్రతకు సంబంధించి నిర్దేశిత నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని, భద్రతా చర్యల్లో ఎలాంటి నిర్లక్ష్యానికి తావులేకుండా అప్రమత్తంగా ఉండాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈవీఎంల భద్రత, గోదాము పర్యవేక్షణకు సంబంధించిన రికార్డులను క్రమం తప్పకుండా నమోదు చేయాలని, భద్రతా ఏర్పాట్లను నిరంతరం పరిశీలించాలని అధికారులకు సూచించారు.

# అభివృద్ధి పనులను వేగవంతం చేయాలి

## జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) యువరాజ్ మర్మాట్....



**పోరు తెలంగాణ అక్టోబర్ 07: కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి :** కొమురం భీం ఆసిఫాబాద్ చేపట్టిన అభివృద్ధి పనులను వేగవంతం చేసి త్వరగా పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) యువరాజ్ మర్మాట్ అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సమావేశ మందిరంలో వివిధ శాఖల అధికారులు, ఇంజనీరింగ్ అధికారులతో అభివృద్ధి పనుల నిర్వహణపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో 335 గ్రామ సమాఖ్య భవనాలు మంజూరు కాగా 17 భవనాలు పూర్తి అయ్యాయని, 187 భవనాల పనులు పురోగతిలో ఉన్నాయని, మిగతా భవనాల పనులను త్వరగా ప్రారంభించేలా అధికారులు చర్యలు తీసుకోవాలని తెలిపారు. 100 జి.పి. భవనాలు మంజూరు కాగా 10 చోట్ల పనులు ప్రారంభం కాలేదని, ఇందుకు గల కారణాలను క్షేత్రస్థాయిలో పరిశీలించి త్వరగా పనులు ప్రారంభించేలా అధికారులు కృషి చేయాలని తెలిపారు. కొనసాగుతున్న అంగన్వాడీ కేంద్రాల భవన నిర్మాణ పనులను వేగవంతం చేసి నిర్ణీత గడువులోగా పూర్తి చేసే విధంగా పర్యవేక్షించాలని అధికారులకు సూచించారు. ప్రభుత్వ పాఠశాలలలో అదనపు తరగతి గదులు, ప్రహరీ గోడ, మూత్రశాలలు, త్రాగునీరు వంటి మౌలిక వసతుల పనులు త్వరగా పూర్తయ్యేలా సంబంధిత అధికారులు సమన్వయంతో పని చేయాలని తెలిపారు. 15వ ఆర్థిక సంఘం నిధులతో జిల్లాలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, ఆరోగ్య ఉప కేంద్రాల భవనాల నిర్మాణ పనులను చేపట్టాలని తెలిపారు. జిల్లాలో చేయూత పింఛన్ల కొరకు 9 వేల 466 దరఖాస్తులు వచ్చాయని, క్షేత్రస్థాయిలో పరిశీలించి పారదర్శకంగా అర్హుల జాబితాను రూపొందించాలని తెలిపారు. జిల్లాలోని 8 వేల 163 స్వయం సహాయక సంఘాల బ్యాంకు లీకేజీ ప్రక్రియ పూర్తి చేయాలని, ఇందిరమ్మ మహిళా చీరల పంపిణీ ఏర్పాట్లు చేయాలని తెలిపారు. అధికారులు తమ పరిధిలోని అభివృద్ధి పనులను క్షేత్రస్థాయిలో పర్యవేక్షిస్తూ పనులు వేగవంతంగా పూర్తిచేసేలా దృష్టి సారించాలని తెలిపారు.

# హియరింగ్ ప్రక్రియ పకడ్బందీగా చేపట్టాలి

## రాష్ట్ర విద్యాశాఖ కార్యదర్శి, ఎస్.ఐ.ఆర్. పరిశీలకులు యోగితారాణా....



**పోరు తెలంగాణ అక్టోబర్ 07: కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి :** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణలో భాగంగా మ్యాపింగ్ కాని, అనమలిస్ ఓటర్ల హియరింగ్ ప్రక్రియ జిల్లాలో పకడ్బందీగా చేపట్టాలని రాష్ట్ర విద్యాశాఖ కార్యదర్శి, ఎస్.ఐ.ఆర్. పరిశీలకులు యోగితారాణా అన్నారు. బుధవారం జిల్లాలోని కాగజ్ నగర్ మండలం చారిగాం గ్రామపంచాయతీలోని మండల పరిషత్ పాఠశాలలో చేపట్టిన హియరింగ్ ప్రక్రియను జిల్లా కలెక్టర్ కె.హరిత తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా రాష్ట్ర విద్యాశాఖ కార్యదర్శి, ఎస్.ఐ.ఆర్. పరిశీలకులు మాట్లాడుతూ ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణలో హియరింగ్ ప్రక్రియను పకడ్బందీగా చేపట్టాలని తెలిపారు. గ్రామంలో మరణించిన, శాశ్వతంగా వలస వెళ్లిపోయిన, జాబితాలో డబుల్ పేర్లు కలిగిన జాబితాను పరిశీలించి, అనర్హుల పేర్లు జాబితాలో ఉండకుండా, అర్హుల పేర్లు జాబితా నుండి తొలగిపోకుండా ప్రక్రియ పారదర్శకంగా చేపట్టాలని తెలిపారు. హియరింగ్ ప్రక్రియలో ఓటర్లు అందిస్తున్న ధృవపత్రాలను తీసుకుని నిబంధనల ప్రకారం పరిశీలించాలని తెలిపారు. 18 సంవత్సరాల వయస్సు నిండిన ప్రతి ఒక్కరి నుండి ఫారం 6 దరఖాస్తును స్వీకరించి, వివరాలను పరిశీలించి జాబితాలో నమోదు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు.

# భద్రాచలం సీఐ సట్ల రాజును మర్యాదపూర్వకంగా కలిసిన ఎస్కెటీ గ్రూప్స్ డైరెక్టర్ దోసపాటి



**భద్రాద్రి కొత్తగూడెం,పోరు తెలంగాణ-పినపాక నియోజకవర్గం ప్రతినిధి-వల్లెపోగు రాము అశ్వాపురం అక్టోబర్ 7 :-** భద్రాచలం సీఐగా నూతనంగా బాధ్యతలు చేపట్టిన సట్ల రాజును ఎస్కెటీ గ్రూప్స్ డైరెక్టర్ దోసపాటి పిచ్చేశ్వరరావు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా సీఐ సట్ల రాజును శాలువాతో సత్కరించి శు భాకాంక్షలు తెలిపారు. గతంలో అశ్వాపురం సీఐగా సట్ల రాజు పనిచేసిన సమయంలో మండల ప్రజలకు అందించిన సేవలను పిచ్చేశ్వరరావు ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు. ముఖ్యంగా కరోనా మహమ్మారి సమయంలో క్లిష్ట పరిస్థితుల్లో కూడా బాధ్యతాయుతంగా విధులు నిర్వహిస్తూ ప్రజల భద్రతకు ప్రాధాన్యత ఇచ్చారని పేర్కొన్నారు. కరోనా సమయంలో ప్రజలకు అవగాహన కల్పిస్తూ, ప్రభుత్వ నిబంధనలు పాటించేలా చర్యలు తీసుకోవడంతో పాటు పోలీసు శాఖ తరపున ప్రజలకు అందుబాటులో ఉంటూ సేవలందించిన తీరు అప్పట్లో పలువురి ప్రశంసలు అందుకుందని తెలిపారు.అశ్వాపురం మండలంలో విధులు నిర్వహించిన సమయంలో శాంతిభద్రతల పరిరక్షణతో పాటు ప్రజల సమస్యలపై స్పందిస్తూ బాధ్యతాయుతంగా వ్యవహరించిన సట్ల రాజు, ప్రస్తుతం భద్రాచలం సీఐగా మరింత సమర్థవంతంగా సేవలు అందించాలని ఆయన ఆకాంక్షించారు.భద్రాద్రి శ్రీ సీతారామచంద్రస్వామివారి ఆశీస్సులతో సట్ల రాజు భవిష్యత్తులో మరిన్ని ఉన్నత పదవులు అధిరోహించి ప్రజలకు మరింత సేవ చేసే స్థాయికి ఎదగాలని ఆయన కోరుకున్నారు.అనంతరం సీఐ సట్ల రాజుతో పలు విషయాలపై మర్యాదపూర్వకంగా మాట్లాడారు.